


## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 18, నవంబర్ 2022 16 పేజీలు

## శిఖరం అంచున..

# చీకట్లు

### వైకుంఠపాళి ఆటను తలపిస్తున్న రేగా ఎపిసోడ్



2 లో..



- కాంతారావు కీర్తి పెంచని ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం
- అధిష్ఠానం ఆకాశానికి ఎత్తినా ప్రజల్లో పెరగని మైలేజ్
- కొనుగోలు జాబితాలో చేరడంపై చిన్నబుచ్చుకున్న అభిమానులు
- బాస్ మెచ్చినా బాసటగా నిలవని నియోజకవర్గ ప్రజలు


**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త :** వారసత్వపు వాపులేదు.. పోగేసిన ఆస్థీ లేదు. అయినా కాలం కలిసొచ్చింది. కాంగ్రెస్ చేరదీసింది. గులాబీ పార్టీ తన గూటికి చేర్చుకుంది. అధికార టీఆర్ఎస్ ఇచ్చిన అవకాశాలలో ఓ ఆదివాసీ బిడ్డ యావత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాలను శాసించే స్థితికి చేర్చింది. చిన్న వయస్సులో రాజకీయ శిఖరాగ్రం వైపు వడివడిగా అడుగులేస్తున్న రేగా కాంతారావు రాజకీయ భవితవ్యం చుట్టూ ప్రస్తుతం చీకట్లు అలుముకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఎమ్మెల్యేలతో బేరం వ్యవహారంలో కొనుగోలు దారులను అడ్డంగా పట్టించి అధిష్టానం మెప్పు పొందిన కాంతారావు ప్రత్యర్థుల కొనుగోళ్ల జాబితాలో చేరడాన్ని మాత్రం నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లాలో ఇంత మంది అధికార, ప్రతిపక్ష శాసన సభ్యులు ఉండగా ఎమ్మెల్యే రేగాకే రేటు ఎందుకు కట్టారన్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది. తమ నాయకుడు పేరు నిత్యం వార్తల్లో నానడం ఆయన అభిమానులను సైతం చిన్నబోయేలా చేసింది.




## విద్యపై దృష్టి సారించాలి

-బాల్య దశలో కష్టాలను అధిగమించాలి

-జడ్జి శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు సుబ్బారావు




## కొత్త ఓటర్ల నమోదు వంద శాతం చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



- వైద్యుల సూచన మేరకే వినియోగం
- సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం
- హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు
- అమ్మో దగ్గు మందుపై జర భద్రం



2 లో...

## నిషేధిత మందులతో..

# తస్మాత్ జాగ్రత్త

**వైద్య విభాగం ఖమ్మం, ప్రభాతవార్త:** సాధారణంగా చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వ్యాధి సంక్రమించినప్పుడు పరిగెత్తుకుంటూ వైద్యులను ఆశ్రయిస్తుంటారు. నిత్యం బిజీ సందర్భాల్లో వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వైద్యులను సంప్రదించడానికి సమయం దొరకక వేచిచూడాల్సిన పరిస్థితులు చవిచూస్తున్నారు. చిన్నపాటి జబ్బు సోకిన వెంటనే ఆదుర్తగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మెడికల్

# ఎరుపెక్కిన భద్రాద్రి

(మొదటి పేజీ తరువాయి..)

ఎర్రజెండాలు చేతబట్టిన వివిధ రంగాల కార్మికులు భారీ ప్రదర్శన చేశారు. భద్రాచలం బ్రిడ్జి సెంటర్ అభయాంజనేయ పార్క్ నుంచి ప్రదర్శనగా భద్రాచలం పురవీధుల గుండా సాగింది. ప్రదర్శన సాగినంతసేపు భద్రాద్రికి ఎరుపు రంగు పులుముకుందా అన్నతంగా కనువిందు చేసింది. నినాదాలు హోరెత్తాయి. అనంతరం భద్రాచలం మార్కెట్ యార్డ్ నందు బహిరంగ సభ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. ఈ ర్యాలీని ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు.

### కార్మిక సమస్యలు పరిష్కారం చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదు

కార్మికుల ప్రధాన డిమాండ్లు పరిష్కరించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదని సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా హెచ్చరించారు. భద్రాచలంలో సీఐటీయూ జిల్లా మూడవ మహాసభ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచుతున్న ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్మికులను విస్మరించి కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం సంపన్నులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశసంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ కార్మికులను, పేదలను ఆఖరికి పేదరికంలోకి నెట్టివేస్తుందని విమర్శించారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు కలిసి సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో అంతరాలు, ఆర్థిక, సామాజిక అసమానతలు తీవ్రస్థాయికి పెరుగుతున్నాయని అన్నారు. దేశంలో అంబానీ వంటి కుబేర్ల ఆస్తులు పెరుగుతూ ఉంటే సామాన్య ప్రజల, కార్మికుల యొక్క కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోతుందని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారా ప్రైవేటీకరణ విధానాలను ప్రతిఘటిస్తామని తెలిపారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### -పోరాటమే మార్గం .. మాజీ ఎం.పీ డాక్టర్ మిడియం బాబురావు

కార్మికుల సమస్యల కోసం పోరాటాలు తప్ప మరో మార్గం లేదని మాజీ ఎంపీ మిడియం బాబురావు అన్నారు. ఇప్పటివరకు సాధించుకున్న చట్టాలన్నీ పోరాటాల ద్వారానే సాధించుకున్నట్లు వెల్లడించారు. సాధించుకున్న చట్టాలు అమలు కావాలన్నా, కొత్తగా హక్కులు సాధించుకోవాలన్నా పోరాటాలే మార్గమని తెలిపారు. మన సమస్యలకు మూలమైన రాజకీయ విధానాలను మార్చాలంటే విధానాల మీద పోరాటే వారికి అండగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. చట్టసభలన్నీ పెట్టుబడిదారులతోటి నిండాయని, అటువంటి చట్టసభలకు కార్మిక వర్గ ప్రతినిధులను పంపించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని బండకేసి బాధడం ఖాయమని భాస్కర్ అన్నారు. సీఐటీయూతో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆహ్వానం సంఘం అధ్యక్షులు డాక్టర్ ఏ.మోహన్‌రావు తెలిపారు. ఐక్యంగా పోరాడం ప్రభుత్వం నుంచి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే. రమేష్ మాట్లాడుతూ .. ఈఎస్ఐ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని, కొత్త పరిశ్రమలు జిల్లాలో పెట్టాలని, కరకట్ట ఎత్తు పెంచాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు, ఎం.నరసింహారావు, జీ.పద్మ, వెంకటరామారావు, పీ.అర్జున్, జీ.శ్రీను, ఎం.బీ.నర్సా రెడ్డి, వెరోటమ్మ, బండారు శరత్‌బాబు, వెంకటరెడ్డి, రాధాకుమారి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అరణ్య రోదన

(మొదటి పేజీ తరువాయి..)

తెలిసిందే. అప్పట్లో ఐటిడిఏ ద్వారా కోట్లాది రూపాయలు బడ్జెట్ నిధులు ఉన్నప్పటికి కేవలం మండల కేంద్రాలకే అట్టి నిధులు వెచ్చించి ఖర్చు చేశారే తప్ప మారుమూల శివారు ఏజెన్సీ గ్రామాలపై కన్నెత్తి చూడలేదు. ఆనాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో అభివృద్ధి ఆమడ దూరంలోకొట్టుమిట్టాడుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఖమ్మం జిల్లాలో 21 మండలాలు ప్రస్తుతం ఉన్నాయి. వీటిలో రఘునాథపాలెం, ఏన్కూర్, కారేపల్లి, కొణిజర్ల ప్రధానంగా ఏజెన్సీ గ్రామాలుగా ఉన్నాయి. సింహభాగం నూటికి 75 శాతం గిరిజన లంబాడీలు, కోయలు, ఆదివాసీలు నివసిస్తున్నారు. ఏనిమిదేండ్ల తెలంగాణ ప్రభుత్వ హయంలో ఆదివాసీల్లో అభివృద్ధి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రధానంగా ఇటీవల ఏన్కూర్ మండలంలోని కొత్త మేడేపల్లిలో చోటు చేసుకున్న పరిణామాలపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడలేదు. కనీసం ఇటీవల ఆ గ్రామంలో మూడెండ్ల బాలిక వైద్యం అందక మృతి చెందిన తీరుపై ఆలస్యమైనా కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రత్యేక చొరవ తీసుకొని అక్కడికి వెళ్లి పరిస్థితులను ఆరా తీశారు. ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘోర సంఘటన మూడెండ్ల సుక్కి అనే బాలిక మరణించిన అనంతరం కూతరు డెడ్‌బాడీని ద్విచక్ర వాహనంపై తరలించిన తీరుతెన్నులపై ప్రతి ఒక్కరూ వారెవ్వా ఇదేం తీరు అంటూ చర్చనీయాంశంగా చర్చించుకోవటం దావనంలో వ్యాపించింది. ఏజెన్సీ గిరిజన మండలం కావటం, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్రమైన నిరసన వ్యక్తమవుతుంది. ఈ గ్రామంలో నివసిస్తున్న గిరిజనులు అనారోగ్యానికి గురైతే ప్రాణాలు వదలాల్సిందే తప్ప వారికి సరైన వైద్యం అందించటానికి జిల్లా యంత్రాంగానికి కనువిప్పు కలగకపోవడం శోచనీయం. మరోవైపు ఇలాంటి సంఘటనలు మారుమూల గ్రామాల్లో జరిగే జిల్లా కేంద్రం దాటి రాజధానికి సమాచారం తెలియదు. మరోవైపు ఆసుపత్రి సౌకర్యం ఉండదు. అక్కడికి వెళ్లాలంటే 108 వాహనం కూడా అంతంత మాత్రమే. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయినా ఆకులు, అలుములు తిని అడవిలోనే తలదాచుకంటున్న ఆదివాసీల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇది ఇలా ఉండగా కొత్త మేడేపల్లి గ్రామంలో 40 మంది పిల్లలకు పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిని నియమించారు. ఈ ఏడాది పాఠశాలను మూసివేయడంతో ఆదివాసీ పిల్లలు వీదినపడ్డారు. తక్షణమే ఈ గ్రామానికి మూతపడిన పాఠశాలను పునరుద్ధరించి, చిన్న పిల్లలకు విద్య, పౌష్టికాహారంపై దృష్టిసారించి అందకారంలో మగ్గుతున్న వారికి విద్యుత్ సౌకర్యం కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పురోగతి లేని ఏకలవ్య

(మొదటి పేజీ తరువాయి..)



ప్రారంభించారు. కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ భవనాలలో విద్య కొనసాగుతుండగా మరికొన్ని చోట్ల అద్దె భవనాలలో నడుస్తుంది. రెండేళ్లుగా అద్దె భవనాలలో విద్యాబ్యాసం అరకొర వసతుల మధ్య కొనసాగుతుంది. శాశ్వత భవనాల నిర్మాణాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించింది. భవనాల నిర్మాణాలకు రెండేళ్ల క్రితం టెండర్లు పిలిచారు. ఏడాదిలో పనులు పూర్తి చెయ్యాలి. భవన నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతను సెంట్రల్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ బాధ్యతలు అప్పగించారు. అంత వరకు సవ్యంగానే సాగింది. స్కూల్ నిర్మాణ పనులు ఎప్పుడైతే ప్రారంభించారో అప్పుడే ఏకలవ్యకు గ్రహణం పట్టింది.

### -పురోగతి లేని పనులు

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణపనులు నత్తన నడకన సాగుతున్నాయి. భవన నిర్మాణ పనులు ప్రారంభం అయిన ఏడాదిలో పూర్తి కావాల్సి ఉండగా సుమారు రెండేళ్లు కావస్తున్నా నేటికి చాలా చోట్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. కొన్ని చోట్ల పనులు నడుస్తుండగా మరికొన్ని చోట్ల మందకోడిగా సాగుతున్నాయి. ఒక్కో ఏకలవ్య స్కూల్ నిర్మాణానికి కేంద్రం రూ.35 కోట్ల నిధులను కేటాయించింది.

### -రూ.35 కోట్లతో చేపటాల్సిన పనులివే

ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణానికి కేటాయించిన రూ.35 కోట్ల నిధులతో చేపట్టాల్సిన పనులు పాఠశాల భవనం, బాల బాలికలకు వేర్వేరు వసతి గృహం, డైనింగ్ హాల్, ప్రిన్సిపాల్ క్వాటర్, స్టాఫ్ క్యాటర్స్, గెస్ట్ హౌస్, క్రీడా మైదానం, పాఠశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలి.

### -నత్తనడకన సాగుతున్న పనులు

జిల్లా వ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న ఏకలవ్య భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గుండాల, ములకలపల్లి, దుమ్ముగూడెం మండలాలలో సుమారు ఏడాదిన్నర క్రితం చేపట్టిన పనులు ఇంకా ముందుకు సాగడం లేదు. చర్లలో స్థల వివాదం కారణంగా కాస్తా ఆలస్యంగా ప్రారంభం అయిన పనుల్లో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. ఫస్ట్ ఫేజ్ కింద ఇరవై కోట్లతో చేపట్టిన స్కూల్ భవనం డార్మెంటరీ వసతి గృహాల పనులే పూర్తికాలేదు. ఇక రెండవ ఫేజ్ క్రింద పదిహేను కోట్లతో చేపట్టాల్సిన పనులకు అతీగతిలేదు. పనుల్లో పురోగతి లేకపోవడానికి కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారుల అలసత్వం అధికారుల పర్యవేక్షణ ప్రధానకారణంగా కనిపిస్తుంది. ప్రభుత్వ నిర్ణయించిన ధరకు కాకుండా కాంట్రాక్టర్ లెస్ పద్ధతిలో పనులు దక్కించుకున్నట్లు తెలిసింది. చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి మండలాల్లో రూ.20 కోట్లతో చేపట్టాల్సిన పనులు 23% లెస్ అంటే సుమారు 15 కోట్ల పనులు చేస్తామని ముందుకు వచ్చి తీరా అనుకున్న బడ్జెట్ పనులు పూర్తి కావని అసంపూర్తిగా మధ్యలోనే పనులను నిలిపివేసి గుత్తేదారు పత్తాలేకుండా పొయాడు. ఫస్ట్ ఫేజ్ క్రింద కేంద్రం కేటాయించిన నిధులు కూడా వెనక్కి మళ్లినట్లు తెలిసింది.

### -అద్దె భవనాల్లో చదువులు

చర్ల మండలంలో వసతులు లేమి కారణంలో చర్లకు కేటాయించిన ఏకలవ్య మోడల్ స్కూల్ భద్రాచలంలోని ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిన భవనంలో స్కూల్ నడుస్తుంది. నెలకు అద్దె రూపంలో లక్ష రూపాయలు పైగా చెల్లిస్తున్న అరకొర వసతుల మధ్య విద్యాబ్యాసం సాగుతుంది. దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలలో స్కూల్ సాగుతున్న ఇక్కడ కూడా విద్యార్థులు వసతి లేమి కనిపిస్తుంది. డార్మెంటరీ హాల్ లేక విద్యార్థులు నేలపైనే కూర్చొని భోజనం చెయ్యాల్సిన పరిస్థితి నెలకొంది.


### -నాసిరకంగా నిర్మాణ పనులు

చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి మండలాల్లో ఫేజ్ 1 క్రింద చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోగా చర్ల మండల కేంద్రంలో సాగుతున్న ఫేజ్ 2 ఏకలవ్య నిర్మాణ పనులు నాసిరకంగా సాగుతున్నాయి. బిల్డింగ్ నిర్మాణానికి గుండెకాయలాంటి బెడ్ కాంక్రీట్ పనులు చేసేటప్పుడు దగ్గరుండి పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాని, సూపర్ వైజర్ కాని లేకపోవడం గమనార్హం. పనుల కోసం వాడే ఇసుక, మెటల్, సిమెంట్‌లో వ్యత్యాసం జరుగుతున్నట్లు తెలుస్తుంది. అసలే ఆలస్యంగా ప్రారంభం అయిన పనులు అందులో నాణ్యతకు దిలోదకాలు ఇస్తు సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఎంతో ప్రతిష్మాత్మకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణాలకు గ్రహణం వీడేనా అన్న అనుమానులు రేకెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల సౌకర్యార్థం పనులు ఏడాదిలో పూర్తి అయ్యి అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



# భద్రాద్రిపై మంచు దుప్పటి

(మొదటి పేజీ తరువాయి..)



ఇటీవల ఋతుపవనాలు వెనక్కుపోవడం, వర్షాలు కురవకపోవడంతో వాతావరణంలో అనూహ్యంగా చలితీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు పడిపోవడం జరుగుతుంది. అయితే ఏజెన్సీ ప్రాంతాలలో ఇక నుండి రోజు రోజు ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి తగ్గి చలితో పాటు మంచు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. సుదూర ప్రాంతాలు ప్రయాణించే వాహనదారులు ఉదయం 9 గంటల వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చలితీవ్రత తట్టుకోలేక వృద్ధులు, మహిళలు, పిల్లలు చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఇంతటి చలిని సైతం లెక్కచేయకుండా కార్తీకమాసం చివరి దశకు చేరుకోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు గోదావరి స్నానాలు ఆచరించి రామయ్యను దర్శించుకుంటున్నారు. గతంలో మధ్యవయస్సు వారు, వృద్ధులు అధికంగా గోదావరి పుణ్యస్నానం ఆచరించి ఆలయాలను దర్శించేవారు. ఇటీవల కాలంలో అధిక శాతం యువత భక్తి వైపు మళ్ళుతున్నారు. బుధవారం గోదావరి నది నందు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అనేక మంది యువత పుణ్యస్నానమాచరించి భక్తిశ్రద్ధలతో రాములవారిని దర్శించుకున్నారు.



# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ముదిగొండ,నవంబర్ 16, ప్రభాతవార్త : మండలంలోని బాణాపురం గ్రామంలో నివాసం ఉంటున్న శిల్ప రామకృష్ణ (32) 4 సంవత్సరాల క్రితం పెద్దమండవ గ్రామానికి చెందిన గోపిక అనే యువతని ప్రేమించి ఇరువర్గాల తల్లిదండ్రులను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి రెండున్నర సంవత్సరాల ఒక బాలుడు ఉన్నాడు. ఇలా వైవాహిక జీవితం సంతోషంగా సాగుతున్న క్రమంలో ఏమైందో....? ఏంటో...? తెలియదు కానీ... బుధవారం రామకృష్ణ టేకు తోటలో విగతజీవిగా ఉండడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రామకృష్ణ భార్య మంగాపురంతండాలో గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. రామకృష్ణ ఎంబీఏ పూరిసత ఉద్యోగం రాకపోవడంతో తమ అత్త ఊరైన పెద్దమండవ గ్రామంలో 4ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని 2ఎకరాల పత్తి, 2 ఎకరాలలో మిర్చి సాగు చేస్తున్నాడు. బుధవారం ఉదయం తోటలో చెత్త పీకించడానికి కూలి వాల్ళు వస్తున్నారని తోటకు నీళ్ళు కట్టే క్రమంలో



ఉదయాన్నే సుమారుగా ఉదయం 6:40 సమయంలో పెద్ద మండలంలోని తన సాగు చేసునతన్న తోటకు చేరుకున్నాడు. మృతుడు రామకృష్ణకు ఉదయాన్నే వెళ్ళడంతో ఏమీ తినకుండా వెళ్ళాడని భార్య గోపిక భర్త రామకృష్ణకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తకపోతే భార్య గోపిక ఏమైందో...ఏమో...? తెలియక హడావిడిగా బాణాపురం నుండి పెద్దమండల తమ కౌలు పొలానికి చేరుకుంది. అప్పటికే మృతుడి అత్త అన్నం తీసుకుని మృతుడు రామకృష్ణ కోసం వెతుకుతుంది. ఎంతసేపటికి కనపడకపోవడంతో లబోదిబో అని మొత్తుకోవడంతో చుట్టుపక్కల వ్యవసాయ కూలీలు వచ్చి చూడగా వారు కౌలు చేసునతన్న మిర్చి తోటను ఆనుకొని టేకు తోట ఉంది. ఆ టేకు తోటలో మృతుడు సెల్లు నుండి పాటలు రావడంతో కూలీలు అటువైపుగా వెళ్ళి చూడగా రామకృష్ణ మృత్యువాత పడి ఉన్నాడు. ఏమై ఉంటుందా...? అని స్థానికులు పరిశీలించగా మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు, ఆత్మహత్య చేసుకున్నట్లుగానీ ఎటువంటి ఆనవాళ్ళు లేకపోవడంతో ఏమై ఉంటుందని స్థానికులు, గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై భార్య ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా చేసి బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రామకృష్ణ మృతి చెందడంతో తన భార్య తమ కుటుంబ సభ్యులు శోక సముద్రంలో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏది ఏమైనా అసలు విషయం తెలియాలంటే పోస్టుమార్టం రిపోర్ట్ రావాలని వాటి ఆధారంగా విచారణ చేస్తామని ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ



బోనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త : బోనకల్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం వైరా ఏసీపీ రెహమాన్ , మధిర సీఐ మురళితో కలిసి ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. రికార్డులను, సీడీ ఫైల్స్ ను పరిశీలించిన అనంతరం సీజ్ చేసిన వెహికల్స్ ను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ నందు సిబ్బంది పరేడ్ నిర్వహించి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి కేసులు పరిష్కరించే దిశగా ఏసీపీ రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజావత్ కవిత, ఏఎస్ఐలు బాలస్వామి, నాగరాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పరువు పోతుందని దాడికి యత్నం

పెనుబల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన గడకొట్టి ఉమ, శ్రీను అనే ఇరువురు కులాంతర వివాహం చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఉమ భర్తకు చెందిన సోదరులు మా అన్నయ్యను కులాంతర వివాహం చేసుకోవడం వలన గ్రామంలో మా పరువు పోతుందని, ఉమ ఇంటికి మీదకు వచ్చి బూతులు తిడుతూ, చంపేందుకు ప్రయత్నించారని గడకొట్టి ఉమ వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసింది. వియం. బంజర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### టేకులపల్లిలో సైబర్ నేరం

పెనుబల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్లో పిడిగా పనిచేస్తున్న దుర్గయ్య అనే ఉద్యోగికి సెప్టెంబర్ నెల 23వ తేదీన ధని అనే యాప్ ద్వారా లక్ష రూపాయలు మంజూరైందని సదరు ఉద్యోగికి ఫోన్ వచ్చినట్లు ఆ ఫోన్ సమాచారంలో రూ. 41,560/-లు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సదరు ఉద్యోగి ధని యాప్‌కు పంపించినట్లు వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత కాలానికి లక్ష రూపాయలు లోన్ మంజూరు కాకపోవడంతో ఇది ఫేక్ యాప్ అని పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు దంపతులకు తీవ్ర గాయాలు




కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఖమ్మం అర్బన్ మండలం పాండురంగాపురంకు చెందిన జుజ్జూరి బ్రహ్మయ్య (49),అతని భార్య అరుణ ద్విచక్ర వాహనంపై సింగరేణి మండలం సీతారాంపురంకు వెళ్ళి తిరిగి ఇంటికి వెలుతుండగా ముచ్చర్ల క్రాస్ రోడ్ సమీపంలో కల్వర్టు వద్ద ఇల్లందు నుంచి ఖమ్మం వెలుతున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది.దీందో బ్రహ్మయ్యతో పాటు అతని భార్య అరుణ తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు స్థానికులు తరలించగా చికిత్స పొందుతూ బ్రహ్మయ్య బుధవారం మృతి చెందారు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమారుడు జగదీష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు.

### మండలంలో పర్యటించిన జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి



టేకులపల్లి, ప్రభాతవార్త : జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి విద్యాలత టేకులపల్లి మండలంలో బుధవారం పర్యటించారు. మండలంలోని కుంటల్ల గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఈవో మట్లాడుతూ అన్ని పంచాయతీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేసి తక్షణమే పనులు పూర్తి చేసి వాడకంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంత కనీస అవసరాలని లేని వారు వెంటనే నిర్మించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఎర్రిపూతల వెంకటేశ్వర్లు, అలవాల కొమరమ్మ, ఎట్టి భద్రయ్య, దాసరి శ్రీనులతో మట్లాడి, ఇంకుడు గుంతలను పరిశీలించారు. కార్యక్రమంలో కుంటల్ల సర్పంచి మోకాళ్ల రమాదేవి, ఏపీవో కాలంగి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాము, ఉపాధి సిబ్బంది ధనలక్ష్మి, రతన్‌నలాల్, గ్రామస్తులు మోకాళ్ల పోశాలు, అబ్బయ్య, వెంకటేశ్వర్లు, శేఖర్, వీరస్వామి పాల్గొన్నారు.

### కేవోసీని సందర్శించిన మార్కెటింగ్ జీఎం



టేకులపల్లి, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిని బుధవారం సింగరేణి మార్కెటింగ్ జీఎం ఎం.సురేష్, డీజీఎం మార్కెటింగ్ రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు వ్యూ పాయింట్ నుంచి మైన్ వర్కింగ్స్‌ను చూశారు. రోజువారి ప్రొడక్షన్, డిస్పాచ్, రోజువారి ఉత్పత్తి లక్ష్యం, ఓబీ వెలికి తీత వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోయగూడెం ఓసీ రవాణా పెంచడానికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, క్వాలిటీ మేనేజర్ యూసుఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఏడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

మధిర, నవంబర్ 16, ప్రభాతవార్త : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 7ఇసుక ట్రాక్టర్లను మధిర రూరల్ ఎస్సై సరేష్ బుధవారం అదుపులోకి తీసుకున్నారు. మధిర మండలంలోని నక్కలగురువు పంచాయితీ పరిధిలో ఉన్న వైరా ఏరు ప్రాంతం నుండి నిత్యం ఆక్రమ మార్గాల్లో పదుల సంఖ్యలో కూపను లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించకపోవడం కొనసాగుతుంది. ఈ క్రమంలో ఈ రీచ్‌ను తన ఆదిపత్యంలోకి తీసుకున్న ఇసుక డాన్‌గా పేరుగాంచిన జగన్ అనే వ్యక్తి ఇసుక కూపన్లను అధికారులతో కలిసి ఇప్పించే ఒప్పందంపై రోజువారి అక్రమ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారి వ్యవహారాన్ని చక్రం తిప్పుతూ లక్షల్లో అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ క్రమంలో రెవిన్యూ పోలీస్ శాఖలను మేనేజ్ చేస్తున్నట్లు ఫిర్యాదుల నేపథ్యంలో ఇతను చేస్తున్న వ్యవహారాలపై దృష్టి సారించిన రూరల్ ఎస్సై నిబంధనలకు విరుద్ధంగా ఎటువవంటి అనుమతులు రెవిన్యూ శాఖ జారీ చేసిన కూపన్ లేకుండా ఏరులో ఇసుకను లోడ్ చేసుకుని తరలించేందుకు సిద్దమైన 7ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. కాగా నిబంధనల మేరకు తహశీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేయబడిన కూపన్లను పరిగణలోకి తీసుకొని పంచాయితీ కార్యదర్శి పర్యవేక్షణలో ఇసుకను తరలించుకునేందుకు అనుమతించే అవకాశం ఉంటుంది. ఇందుకు భిన్నంగా ఏ అర్హత లేని పంచాయితీ గుమసాసత తానే అన్ని అయి కూపన్లు జారీ చేస్తుండడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బుధవారం ఎస్సై ట్రాక్టర్లను సీజ్ చేసిన సందర్భంగా పంచాయితీ గుమస్తా కూపన్లు జారీ చేసినట్లు గుర్తించడం గమనార్హం. ఈ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఎస్సై ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఈ రీచ్ నుండి గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది అధికారులు పోలీసులు అండదండలతో ప్రైవేట్ దందాను కొనసాగిస్తున్నారన్న విమర్శలు వెలువెత్తడం గుర్తించాల్సిన అంశం.

### దాడి కేసులో శిక్ష ఖరారు

మధిర, నవంబర్ 16, ప్రభాతవార్త : మధిర పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితురాలుపై మయోపిన అభియోగం రుజువు కావడంతో జడ్జి బుధవారం శిక్ష ఖరారు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... మధిర పట్టణం అడక్ బజార్ ప్రాంతం చెందిన మెంతుల పద్మ అనే నిందితురాలిపై 2017లో పట్టణ పోలీసులు 294బి, 324, 506 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారణ నిర్వహించిన మధిర జూనియర్ సివిల్ జడ్జి దామోర ధీరజ్‌కుమార్ నిందితురాలిపై మోపిన అభియోగాలు రుజువు కావడంతో ఆమెకు మూడు సెక్షన్ కింద రూ. 2వేలు జరిమానా విధించారు.

జరిమానా చెల్లించని యెడల ఒక నెల కారాగార శిక్ష అమలు చేయాలని ఆదేశించారు. ఈ కేసును అపనపటి ఏఎస్ఐ సత్యనారాయణ నమోదు చేయగా ప్రస్తుత ఎస్సై సోమ సతీష్‌కుమార్ దర్యాప్తునత కొనసాగించారు. పీపీ నాగలక్ష్మి కేసు వాదించగా కోర్టు కానిస్టేబుల్ తుమ్మండ్రు శ్రీనివాసులు, కోర్టు హోంగార్డు జి రవి, లైసెన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు సహకరించారు.




# సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: భద్రాచలం శాంతినగర్ కాలనీలోని శాంతినగర్ కాలనీలోని విజయవాడ రైస్ మిల్లు దగ్గర నుండి బి. శ్రీనివాస్ ఇంటి వరకు రూ.5లక్షల వ్యయంతో సిసి డ్రైన్, అయ్యప్ప కాలనీలోని జలసూత్రం లక్ష్మి ఇంటి దగ్గర నుండి కరకట్ట వరకు రూ.2లక్షల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతినగర్, అయ్యప్ప కాలనీ ప్రజలతో మమేకమై మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరమే వాటి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, జిల్లా ఎసీ సెల్ అధ్యక్షులు చింతల రవికుమార్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బంధం శ్రీనివాస్ గౌడ్, బత్తుల తిరుపతయ్య, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎడారి ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఒంపోలు దేవకి, తుమ్మల రాణి, అయ్యప్ప కాలనీ, శాంతినగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములచే నగర సంకీర్తన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయం నందు తెల్లవారుజామున 4 గంటల నుండి 150 మంది అయ్యప్పస్వాములు లక్ష్మీనగరం పురవీధులు నగరసంకీర్తన, సంకల్పం బుధవారం చేశారు. అనంతరం అయ్యప్పస్వామికి పాలాభిషేకం, పంచామృతాభిశాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి రూ.6కోట్లు మంజూరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాలకు రహదారుల సౌకర్యం కోసం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ద్వారా నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు అభ్యర్థన మేరకు దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల రహదారుల నిమిత్తం సుమారు రూ.6కోట్లలు ప్రభుత్వం మంజూరు చేసిందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం లక్ష్మీనగరంలో ఉన్న పార్టీ కార్యాల యంలో ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టితో ఈ నిధులను కేయించిందని, ఈ నిధులు తీసుకురావడానికి కృషి చేసిన మంత్రులు పువ్వాడ, సత్యవతిరాథోడ్, డా.తెల్లంవెంట్రావుకు ఆయన కృతజనక్షలు తెలిపారు. ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కణితి రాముడు,దామెర్ల శ్రీనివాసరావు, తెల్లం భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసత్యప్రచారాలకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

-సీ.ఐ నాగరాజురెడ్డి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని శివ థియేటర్ పక్కన నివాసం ఉంటున్న మల్లంపాటి నరసింహారెడ్డి అనే వ్యక్తి బెంగళూరు మెడికల్ కాలేజీలో ఎండి రేడియాలజీ విద్యను పూర్తి చేసుకుని, అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారుల నుండి అన్ని అనుమతులు పొంది భద్రాచలం పట్టణం నందు మూడు సంవత్సరాల క్రితం పద్మావతి దయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకొని భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలు స్కానింగ్ సేవలు అందిస్తుండగా, భద్రాచలంకు చెందిన ఓ అనే వ్యక్తి తాను మానవ హక్కుల పరిరక్షణ సంస్థ డివిజన్ అధ్యక్షుడిని, విద్యార్థి యువజన సంకల్పన సమితి నాయకుడిని, రక్షణ సేవ ఫౌండేషన్ ఫౌండర్‌ని అని చెప్పి గతంలో ఒకసారి దయాగ్నస్టిక్ సెంటర్ సరిగ్గా నడవాలంటే మాకు డబ్బులు ఇవ్వాలని బెదిరించగా రూ.5 వేలు నగదు ఇచ్చానని, అదేవిధంగా గత వారం రోజుల నుండి కూడా సదరు వ్యక్తి మరలా అదే విధంగా బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేయగా నిరాకరించడంతో అట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా పద్మావతి దయాగ్నస్టిక్ సెంటర్‌పై అసత్యప్రచారాలు చేస్తూ, వివిధ సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టి పరువుకు భంగం కలిగించేటట్లు చేశాడని అట్టి నిరాధార పోస్టులను పరిగణలోకి తీసుకొని వార్తాపత్రికలు కూడా ప్రచురించే విధంగా మానసిక వేదనకు గురి చేశాడని, సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకోవాల్సిందిగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్

-ప్రజలకు రోడ్ల నిబంధనలు, భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున ఉదయం ఏఎస్పీ భద్రాచలం రోహిత్‌రాజ్ ఉత్తర్వుల ప్రకారంగా భద్రాచలం టౌన్ సిఐ, ట్రాఫిక్ ఎస్ఐ, సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్, 6వ బెటాలియన్, టౌన్, ట్రాఫిక్ సిబ్బంది కలిసి, లంబాడి కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేకుండా, సరైన వాహనపత్రాలు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనములు(40), ఆటోలు (2) సీజ్ చేసి అట్టి వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ పివిఎన్ రావు మాట్లాడుతూ.. వాహనదారులకు తప్పకుండా సరైన వాహన పత్రాలు, హెల్మెట్, నెంబర్ ప్లేట్, లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదు అని, మైనరాలకు వాహనాలు ఇవ్వరాదు అని అన్నారు. లేనిచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టౌన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అపరిచిత ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ళ ఎరలో పడి మోసపోవద్దని తెలియజేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినట్లు కనిపిస్తే పట్టణ పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## బిర్సా ముండా జయంతి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బిర్సా ముండా జయంతి వేడుకలను వనవాసి కళ్యాణ పరిషత్‌లో నిర్వహించే ఏకోపాధ్యాయ పాఠశాల అయిన రామచంద్రుని పేట భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనవాసి సభ్యులను మాట్లాడుతూ .. ఈ నెల 15,16,17 తేదీలలో కేంద్ర ప్రభుత్వాలు గిరిజన ఆత్మగౌరవ దినోత్సవాలు పేరిట ఉత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందని తెలియజేశారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 5కొర్సా సర్పంచ్, కొర్సా అశ్విని, కల్లూరి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో భరతపుత్రుల ప్రీ రిలీజ్ ఈవెంట్

-100 థియేటర్‌లలో సందడి చేయనున్న భరతపుత్రులు

-భద్రాద్రి కేంద్రంగా నిర్మించిన చిత్రం

భద్రాచలం, ప్రభాతవార్త :



దేశంలో యువత కోసం ఒక ప్రత్యేక సందేహాన్ని తెలియజేస్తూ భారతాన్ని మూలకథగా తీసుకుని నూతన నటీనటులతో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం కేంద్రంగా చేసుకుని నిర్మించబడిన భరతపుత్రులు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ భద్రాచలంలోని సంఘ సేవకులు పాకాల దుర్గాప్రసాద్ ఇంటి వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తాండ్ర క్రియేషన్స్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో తాండ్ర వెంకటరమణరావు రచించి, దర్శకత్వం వహించి నిర్మించిన భరతపుత్రులు చిత్రం ఈ నెల 18వ తేదీ శుక్రవారం తెలుగు రాష్ట్రాలలో సుమారు 100 థియేటర్లలో విడుదల అవుతున్న సందర్భంగా స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ చిత్రం పూర్తిగా యువతకు మంచి సందేశభరితమైనదిగా పేర్కొన్నారు. స్థానికులు వారి బంధువులు, మిత్రులు, అందరూ ఈ చిత్రంను చూడడం ద్వారా భద్రాద్రికళాకారుల కీర్తి ప్రతిష్టత పెంచిన వారు అవుతారని, అదేవిధంగా ఈ చిత్రం పూర్తిగా భద్రాద్రి పరిసర ప్రాంతాల ప్రాముఖ్యతను, సౌందర్యాలను తెలియజేస్తూ నిర్మించబడిందని పేర్కొన్నారు. భద్రాద్రివాసులు ఒక తెలుగు చలన చిత్రంను నిర్మించడం, నటించడం ద్వారా భద్రాద్రి కీర్తి ప్రతిష్టతలు పెంచినట్లు అయ్యిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో పాటు సినిమా హీరోలు జావీద్‌ఖాన్, శరత్, హీరోయిన్ కాజల్‌కిరణ్, దర్శకుడు తాండ్రవెంకటరమణారావు, నటులు తన్నీరు శ్రీనివాస్, తోకల నాగేశ్వరరావు, డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, సీపీఐ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, సినీ అభిమానులు పాల్గొన్నారు.

## పంచాయతీ నర్సరీ ప్రదేశాలు పరిశీలిన

ములకలపల్లి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :

మండలంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీల ప్రదేశాలను డీఆర్‌డీఏ టెక్నికల్ అసిస్టెంట్ నాగమణి పరిశీలించారు.బుధవారం మండల పరిధిలోని జగన్నాధపురం,ముత్యాలంపాడు,పాతగంగారం గ్రామ పంచాయితీలల్లో పర్యాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హరితహారంలో భాగంగా 2022-2023 సంవత్సరానికి గాను పంచాయితీ నర్సరీలలో మొక్కలు పెంచాలని,ప్రదేశాలు శుభ్రపరిచి మొక్కల బ్యాగులు నింపెందుకు ఎర్రమట్టి,ఇసుక,ఎరువులు తోలించాలన్నారు.అదేవిధంగా వాటర్ సదుపాయాలు ఉండే స్థలల్లో మాత్రమే నర్సరీలను ఏర్పాటు చేసుకోవాలి,నర్సరీ ఏర్పాటులో ఎమైన పనులు మిగిలి ఉంటే త్వరతిగతిన పనులు పూర్తి చేసి మొక్కలు పెంపకానికి సిద్ధంగా ఉంచాలన్నారు. మొక్కల పెంపకంలో ప్రత్యక దృష్ట సారించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. కార్యదర్శులు సునేష్, ఇబ్రహీం, టెక్నికల్ అసిస్టెంట్ మురళి,ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం, వర్కర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

# ఎందరికో ఎంపీ నామ ఆత్మబంధువు

## పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే నాయకులు ఎంపీ నామ
## నిరుపేద కుటుంబాలకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ భరోసా

*ఎర్రుపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేల మంది నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి ఆటో డ్రైవర్లు, హమాలీలకు ఖాకీ చొక్కాలు ఎంపీ నామ అందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీల కోసం కేంద్రంపై ఎంపీ నామ అలుపెరగని పోరాటం. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 200మంది ఆటో డ్రైవర్లకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి ఖాకీ చొక్కాలు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో రైతుబందు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎప్పుడు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే నాయకులు మన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైతుబందు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు పాల్గొన్నారు. గురువారం మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండల కేంద్రంలో



టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి సుమారుగా 200మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించారు. ఎంపీ నామ నాగేశ్వరరావు అన్ని వర్గాల వారికి ఆత్మబంధువుగా ఉంటున్నారని తెలిపారు. ఎంపీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో పేదలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని తెలిపారు. మరోవైపు తమ తల్లిదండ్రులు నామ ముతనతయ్య, వరలక్ష్మీల పేరుతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. తమ ట్రస్ట్ నుండి ఎంతో మంది పేద విద్యారుర్ధులకు ఆర్ధిక సహకారం అందించి వారిని ఉన్నత స్దాయికి చేరేలా కృషి చేశారన్నారు. పలు గ్రామాల్లో మంచి నీటి డోర్డు ఏర్పాటుతో పాటుగా హెల్త్ క్యాంపులు సహ పలు సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్లకు, హమాలీలకు అవసరమైన ఖాకీ చొక్కాలను ప్రత్యేకంగా తయారు చేయించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే వేలాది మందికి అందజేయడం జరిగిందన్నారు. లోక్‌సభలో పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ముఖ్యమంత్రి కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్‌ల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు అలానే విభజన బిల్లులో ఉన్న హామీలు అమలు కోసం కేంద్రంపై పార్లమెంట్ లోపల, బయట అలుపెరగని పోరాటం చేస్తున్నారని, అలాంటి నాయకుడికి మనం అందరం కలిసి అండగా నిలవాలని కోరారు. మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుములు మధుసూదన్‌రెడ్డి, టీఆర్ఎస్ సోషల్ మీడియా మదఇర నియోజకవర్గ ఇన్‌చార్జి తాళ్లూరి హరీష్‌బాబు, సర్పంచ్ మోగిలి అప్పారావు, సర్పంచ్ పురుషోత్తం రాజు, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సర్పంచ్ ఎర్రమల భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామకోటయ్య, బాల రాఘవరెడ్డి, ఎంపీటసీ సగ్గురినత కిషోర్‌బాబు, యూత్ అద్యక్షులు కొండేపాటి సాంబశివరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము, భూక్యా రాము, డైరెక్టర్ ఆవుల ముత్తయ్య, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, బోర్ర మురళిమోహన్, ఎర్రమల కృష్ణారెడ్డి, బుర్ర నారాయణరావు, వెంకటేశ్వర్లు, బీసీ సెల్ నాయకులు కత్తి నాగేశ్వరరావు, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, బోర్ర నర్సింహారావు, కాశిపోయిన కాలేవ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్‌యుటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



*బోనకల్, నవంబర్ 17, ప్రభాతవార్త :*

ఈ నెల 20వ తేదీన వైరా పట్టణంలో జరిగే టీఎస్‌యుటీఎఫ్ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ టీఎస్‌యుటీఎఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, మండల అధ్యక్షులు బి ప్రీతంలు మాట్లాడుతూ.... ఈ మహాసభలకు ఎమ్మెల్సీ అలుగుబెట్టి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరౌతారని తెలిపారు. మహాసభలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అవలంబించవల్సిన పోరాటాలకు సంబంధించి అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు అనేక తర్మానాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ మహాసభలు అత్యధిక నమంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయవల్సిందిగా ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎప్ మండల అధ్యక్షులు బి ప్రీతం, ఉపాధ్యక్షులు చంద్రప్రసాద్, సదాబాబు, కే శ్రీనివాసరావు, రాఘవాచార్యులు, టీ లక్ష్మీ, నిర్మల, పద్మలత, జ్ఞానేశ్వర్‌చారి, శ్రీలక్ష్మీ, వెంకటలక్ష్మీ, రామకృష్ణమ్మ, నర్సింహారావు, గోపాల్‌రావు, చిన్న రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ 1వ కేంద్రంలో అక్షరభ్యాసం



*బోనకల్, నవంబర్ 17, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామ అంగన్వాడీ కేంద్రం 1లో పిల్లలకు అక్షరభ్యాసం చేసి పాలు, గుడ్లు పంపిణీ చేశారు. పిల్లలకు మెను ప్రకారం వారికి కావాల్సిన పోషక పదార్ధాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, అంగన్వాడీ టీచర్ గౌరమ్మ, ఆయా పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

*మహబూబాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన ప్రజలు కొన్ని సంవత్సరాలుగా నిత్యం వివిధ రకాల ఘర్షణ వాతావరణంలో ఉండేవారు. అలాంటి గ్రామ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి గత సంవత్సరం గ్రామంలోనే తన స్వంత స్థలంలో సీతాలక్ష్మణ హనుమాన్ సమేత శ్రీరామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించారు. గురువారం ఈ ఆలయానికి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామ ప్రజలతో పాటు మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామివారి కళ్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## గురుస్వాములకు ఘన సన్మానం

*కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా 14వ,రోజు గురువారం ఖమ్మం వాస్తవ్యులు తాతా నరేష్ వారి కుటుంబ సభ్యులు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా 5వ,పడి స్వాములను తాతా నరేష్‌స్వామి, గొట్టం మురళి స్వామి, దుంపటి ఉపేందర్ స్వాములను ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు,తంగేళ్ళపల్లి తిరుపతయ్య,కిషన్, బంజర వెంకన్న, కామ వెంకటేశ్వర్లు,అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వామి మాల వేసుకున్నందుకు అభ్యంతరం తెలపలేదు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 17 - ప్రబాతవార్త:*

విద్యార్థినులుస్వామి మాల వేసుకున్నందుకు తాము అభ్యంతరం తెలపలేదని, వారు అడిగినన్ని రోజులు సెలవు ఇవ్వడం కుదరదని ఎదురుగడ్డలోని క్రిస్టియన్ స్కూల్ ప్రిన్సిపాల్ చెప్పారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న లోహిత, 2వ తరగతి చదువుతున్న యశస్వినిలు స్వామిమాల వేసుకొని తమకు 40 రోజుల పాటు సెలవులు ఇవ్వాలని తండ్రి వెంకటేశ్వర్లు వచ్చి అడిగారని, ఇన్ని





రోజులు అసలు సెలవు ఇవ్వడం కుదరదనితాము చెప్పారు. అయితే ఇవేమీ తెలియకుండా భజరంగ్‌దళ్ నాయకులు వచ్చి ఏదో గొడవ జరుగుతుందని అనుకున్నారని అన్నారు.

## నేటి నుంచి పంచాయతీల వారీగా పోడు గ్రామసభలు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 17 - ప్రబాతవార్త:*

మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఆర్‌వోఎఫ్‌ఆర్ పోడు సర్వేలో భాగంగా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో రామారావు తెలిపారు. 18 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు గ్రామసభలు జరుగుతాయని, కార్యదర్శులు గ్రామసభల గురించి గ్రామాల్లో టాం టాం వేయించాలని సూచించారు.




# పోకలగూడెం పాఠశాల విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే

*చంద్రుగొండ, నవంబర్ 16 - ప్రభాతవార్త:* చంద్రుగొండ మండలం పోకలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న పలువురు విద్యార్థులకు అస్వస్థతకు గురైన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై స్థానిక డాక్టర్, డీఎంహెచ్‌వోలతో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో బుధవారం పోకలగూడెం పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మిడ్ డే మిల్స్ వర్కర్స్‌తో మాట్లాడి ఫుడ్ పాయిజన్ కావడానికి కారణాలు అడిగిన ఎమ్మెల్యేకు రోజుమాదిరిగానే సోమవారం కూడా వంట చేసి విద్యార్థులకు వడ్డించామన్నారు. ఏం జరిగిందో తెలియదు కానీ విద్యార్థుల్లో కొందరికి దగ్గు రావడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించారని అన్నారు. మరలా ఇలాంటి



సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. మీ పిల్లలు అనుకునే ఉన్నదాంట్లోనే మంచి భోజనం వండి పెట్టాలి అన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ... పోకలగూడెం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. సకాలంలో వైద్యులు అధికారులు అందరూ స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఒక్కో ఎంఈవోకు నాలుగు నుంచి ఐదు మండలాలు ఇంచార్జిలుగా వేయడంతో మండలాల్లో ఉన్న పాఠశాలలను పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఒక్కో మండలానికి ఒక్కో ఎంఈవో ఉండేలా చూడాలని కోరిన ఎమ్మెల్యేకు కలెక్టర్‌కు స్పందించి విద్యాశాఖతో మాట్లాడి త్వరలోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీపీ పార్వతి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు, టీఆరఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, మేడ మోహన్‌రావు, సూరా వెంకటేశ్వర్లు, కొడుమూరు జనార్ధన్‌రావు, గడ్డం ఎను, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారక్క అమ్మవార్లకు పూజలు

*చంద్రుగొండ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని బెండాలపాడు గ్రామంలో బొర్రా సురేష్ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారక్క అమ్మవార్లకు పూజా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సతీష్‌గౌడ్ మంత్రి కోవాసి లక్మ కుమారుడు కోవాసి హరీస్, సుక్మా జెడ్పీచైర్మన్, బెండాలపాడు గ్రామస్తులు వారిని సన్మానించారు. మీ అందరిని చూసి చాలా గర్వంగా ఉందని, మీకు ఏ విషంలోనైనా సహాయం కావాలంటే వెంటనే ఫోన్ చేయాలని, సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నా తెలుగు భాషకు సాటిరావని మహిళా కళాశాల తెలుగు పండిట్ స్వప్న అన్నారు. 55వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మూడవరోజు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. దేశభాషలోకెల్లా తెలుగు భాష ఎంతో గొప్పదని, అంత అందమైన కమ్మనైన, తీయనైన, సరళమైన భాష మరొకటి లేదని చెప్పారు. ఎందరో మేధావులు కవులు పండితులు తెగులు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, అలాంటి తెలుగు గడ్డపై పుట్టడం మన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి.వరలక్ష్మి దేవి, జి.మణిమృదుల, కే.మధుబాబు, పాఠకులు పాల్గొన్నారు.

## ఆల్టర్నేటీవ్ విశిష్ట సేవలకు సత్కారం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



ఆల్టర్నేటీవ్ తెరపీ వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను కొత్తగూడానికి చెందిన డాక్టర్ బి.కృష్ణయ్య, హీలర్ జి.సుగుణారావు, డాక్టర్ వాసంతిలను విజయవాడలో ఆస్ప ఇండియా ఘనంగా సత్కరించి సన్మానించింది. వరల్డ్ ఆక్యుపంచర్ డే సంబురాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఏపీలోని విజయవాడలో జరిగిన జాతీయ సదస్సులో వీరిని సన్మానించారు. ఆక్యుపంచర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీందర్, డాక్టర్‌సాయి సుధాకర్, డాక్టర్ సత్యన ారాయణ మకల చేతుల మీదుగా ఈ అవార్డును వారు అందుకున్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రముఖ వ్యాపార వేత్త పల్లపోతు వాసు సహకారంతో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు ప్రముఖ వ్యాపారవేత్త పల్లపోతు వాసు స్కూల్ పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా వీటిని అందించడచం సంతోషంగా ఉందన్నారు అదే విధంగా ప్రముఖులు వ్యాపారవేత్తలు పిల్లల విద్యాభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. పోలోజు సత్యనారాయణచారీ, స్కూల్ హెచ్ఎం జరీనా, టీచర్లు పాల్గొన్నారు.

## నూతన అడవి చట్టాల సవరణలను వ్యతిరేకించండి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:* నూతన అడవి చట్టాల సవరణలను వ్యతిరేకిస్తూ ఈ నెల 21న కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మంచికంటి భవన్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు., అనంతరం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గుగులోత్ ధర్మా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వర్‌రావు, కార్యదర్శి షేక్ ఉమర్, ఏఐకేఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ఉక్లా, ముద్ద బిక్షం, జాటోత్ కృష్ణ, మూతి రామకృష్ణ, కందగట్ల సురేందర్, విశ్వనాథంలు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాలు గిరిజనుల, ఆదివాసీల హక్కులను కాలరాసేలా ఉన్నాయని, ఈ చట్టాలను వెంటనే



వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 26న జరిగే ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉంటుందని, విజయవంతం చేయాలని కోరారు.

## పాల్వంచ కాంప్లెక్స్ స్థాయి సమావేశం

*పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:* విద్యార్థుల్లో భాషా గణిత సామర్థ్యాల పెంపు ముఖ్య ఉద్దేశమే తొలిమెట్టు ప్రోగ్రాం అని జెడ్పీఎస్ఎస్ పాల్వంచ కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి అన్నారు. బుధవారం బొల్లోరిగూడెం హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ స్థాయి సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని 13 పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల్లో భాష గణిత సామర్థ్యాన్ని పెంపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ పరిధిలోని 13 పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు జరీనా సహకారంతో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో వార్డు పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది హెచ్ఎం జరీనా తన సొంత ఖర్చులతో దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో మల్లియా యాదవ్‌కు 3 బంగారు పతకాలు

<u>కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>

ఈ నెల 13న రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌సిప్ పోటీల్లో కొత్తగూడెంకు చెందిన క్రీడాకారిణి మల్లికా యాదవ్ పలు విభాగాల్లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపర్చి మూడు బంగారు పతకాలు గెలుపొంది స్ట్రాంగ్ ఉమెన్ అవార్డును కైవసం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ 250 కేజీల బ్యాక్ స్క్వాడ్ విభాగంలో, బెంచ్‌ప్రెస్ 95 కేజీల విభాగంలో, డెడ్ లిఫ్టు 250 కేజీల విభాగంలో ఆమెకు మూడు



బంగారు పతకాలు వచ్చాయి. శిక్షకులు కృష్ణారావు వద్ద ఆమె శిక్షణ పొందుతున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారిణిని జిల్లా క్రీడాధికారి సీతారాం, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కృష్ణారావు, మల్లేష్ యాదవ్, కాశీ హుస్సేన్, మొగిలి, నిహారిక, గోపీకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

# నీ ప్రేమకే అభిమాని సినిమాను ఆదరించండి

<u>చుంచుపల్లి, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>



తెలంగాణలో కళాకారులకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని, మట్టిలో మాణిక్యాన్ని వెలికి తీసే ప్రయత్నంగా 'నీ ప్రేమకై అభిమాని' సినిమాను జిల్లాలోని యువత చేత వ్యయ ప్రయాసాలు కోర్చి రూపొందించామని సినిమా ప్రొడ్యూసర్, పాల్వంచ నివాసి బానావత్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం విద్యానగర్ పంచాయతీలోని ప్రభురాజ్ డాన్స్ వరల్డ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సేమావేశంలో ఆమె మాట్లాడారు. పుష్కర్ కమల్ క్రియేషన్ బ్యానర్‌పై ఈ సినిమాను విజయవంతంగా చేశామన్నారు. తెలంగాణలో యువ కళాకారులను ప్రోత్సహించేందుకు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి తీసిన సినిమాను ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాన్సర్ ప్రభురాజు, హీరో వినయ్ గోవిందు, హీరోయిన్ మనీషా, బట్టు రాజు, గాయకులు కిరణ్ పాసి, వెంకట్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన టీవీపీఎస్ నాయకులు

<u>కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>



2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అనుసరించి అన్ని కార్యాలయాల్లో, దివ్యాంగులు వారి సమస్యలను వివరించడానికి ర్యాంపులను, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని గతంలో అనేక మార్లు విన్నవించినప్పటికీ జిల్లా ఎస్పీ వినీత్ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి దివ్యాంగులు, వారి సమస్యలను చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారికి పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయించినందుకు టీవీపీఎస్ నాయకులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ అధ్యక్షుడు సతీష్ గుండపనేని, కాటి నాగేశ్వరరావు, రాజయ్య, చాంద్‌పాషా, గట్ల రమేష్, రఫీ, మౌలానా పాల్గొన్నారు.




# పోడుభూముల సమస్యలు పరిష్కరించాలి

<u>జూలూరూడు, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>




పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని వామపక్షాల పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట ధరాన నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్రకుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోడు భూముల సర్వే సమర్ధవంతంగా నిర్వహించి సర్వే చేసిన ప్రతీ వారికి పట్టా మంజూరు చేయాలని, ఫారెస్టు అధికారులు, సర్వే పారదర్శకంగా చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, ఏదులాపరం గోపాలరావు, నాగులు మీరా పాల్గొన్నారు.

# ఈ నెల 22న జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా మహాసభ

<u>పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>



ఈ నెల 22వ తేదీన జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహాసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ అన్నారు. పాల్వంచ పట్టణ నాయిబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ అధ్యక్షతన సేవా సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మహాసభకు పెద్ద ఎత్తున నాయీ బ్రాహ్మణులందరూ తరలి రావాలని కోరారు. రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడతారని, రిలయన్స్ అంబాని, సెలూన్ రంగంలోకి వచ్చి నాయి బ్రాహ్మనుల పొట్టకొడుతున్నారని, రిలయన్స్ క్షౌర వృత్తిలోకి వస్తే తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరాముల ఉదయ్, హరికృష్ణ, సోములపెల్లి బాలకృష్ణ, ఉప్పెర్ల పుల్లారావు, జంపాల వెంకన్న, రమేష్, దేవరకొండ శ్రీను, సమ్మెట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలకు ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సుల శిక్షణ శిబిరం ప్రారంభం

<u>కొత్తగూడెం, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్, రుద్రంపూర్, రామవరం ములుగూడెం ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సుల శిక్షణ శిబిరాన్ని బుధవారం సేవా సమితి అద్యక్షురాలు వాణి రమేష్ ప్రారంభించారు. రుద్రంపూర్‌లోని ఆర్‌సీవోఏ క్లబ్‌లో డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఏరియా జీఎంజక్కం రమేష్‌లు పాల్గొని మాట్లాడుతూ... మహిళలకు ఉచిత ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సులు టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ కోర్సులని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి పొందాలని అన్నారు. సీనియర్ పీవోలు మజ్జి మురళి, సుధాకర్, ఎస్‌ఎస్‌వో రమణారెడ్డి, పోగుల సత్యనారాయణ, సాగర్, మహేష్, వినయ్, శ్రీనివాసరెడ్డి, సేవా సెక్రటరీలు ఆదిలక్ష్మి, అనీత, భూలక్ష్మి పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ఆపివేయాలి

## - ఢిల్లీ పార్లమెంట్ ఎదుట బీఎంఎస్ ఒకరోజు దీక్ష

<u>కొత్తగూడెం, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఆపాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17వ తేదీన బీఎంఎస్ ఆధ్వర్యంలో డిల్లీ పార్లమెంట్ భవనం ముందు ఒకరోజు ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. సింగరేణిలో బొగ్గుగనుల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు తెలంగాణ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై టీబీజీకేఎస్ ప్రగతిభవన్ ముందు కూడా ధర్నా చేస్తామని కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి తెలిపారు. దేశంలోని పరిశ్రమల్లో పెట్టుబడుల ఉప సంహరణ కాంట్రాక్టీకరణ 11వ వేతన ఒప్పందం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందులో భాగంగా కొత్తగూడెం కార్పోరేట్, ఏరియాల నుంచి కార్మికులు, నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు.

# వనమా సాయికి జనసేన ఆర్ధికసాయం

<u>ములకలపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :</u>

మండల పరిధిలోని పొగళ్లపల్లి పంచాయతీ పరిధిలోని రాజుపేట కాలనీకి చెందిన వనమా సాయి అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ములకలపల్లి జనసేన పార్టీ నాయకులు మండలంలో ఉన్న జనసైనికుల సహకారంతో రూ.10వేలు సేకరించి వాటిని జనసేన మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో బాధితునికి సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన విభాగం జిల్లా కార్యదర్శి గరిక రాంబాబు, కార్యనిర్వాహక సభ్యులు గొల్ల వీరభద్రం, సహాయ కార్యదర్శి బొక్కా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.రఫీ, పాషా, పొగళ్లపల్లి వైద్యులు రాము, జనసేన కార్యకర్తలు నక్కన రమేష్, చిట్టిబాబు, నితీష్ పాల్గొన్నారు.

# ధనవంతులు గొప్ప వారు కాదు... దానగుణం ఉన్నవారే గొప్పవారు

## - చాతకొండ సర్పంచ్ అనూష

<u>లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 16 - ప్రభాతవార్త:</u>

ధనవంతులు గొప్ప వారు కాదని... దానగుణం ఉన్నవారే గొప్పవాని చాతకొండ పంచాయతీ సర్పంచ్ బాదావత్ అనూష అన్నారు. తాటిపల్లి సేవా సంస్థ ఆధ్వర్యంలో చాతకొండ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సుమారు రూ.50 వేలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ట్రస్టు కార్యదర్శి కైలాష్ బాబు మాట్లాడుతూ.. తాను మామగారు స్థాపించిన సేవా ట్రస్టు ద్వారా ఎన్నో సేవా



కార్యక్రమాలు చేస్తున్నామని, ముఖ్యంగా జేహెచ్ ట్రస్టు సభ్యుల తోడ్పాటుతో పేద విద్యార్థులు చదువుకునేలా ప్రతీ సంవత్సరం రెండు వేల మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. హెచ్ఎం మాధవరావు, అబ్దుల్ బాసిత్, శ్రీనివాస్, సౌజన్యలు పాల్గొన్నారు.

# సంపద సృష్టికర్తలు కార్మికులే..!

**-బిజెపిది కార్పొరేట్ భక్తి**

**-కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పోరాటాలకు సిద్ధంకావాలి**

**-సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు**




భద్రాచలం ప్రభాతవార్త:
సంపద సృష్టికర్తలు కార్మికులేనని కార్పొరేట్ అనుకూల విధానాల అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజానీకాన్ని కలుపుకొని సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. భద్రాచలంలో గురువారం సిఐటియు జిల్లా మూడో మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక హక్కులపై దాడి కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రం చేసిందని అదే స్థాయిలో కార్మిక వర్గం ప్రతిఘటన ఉద్యమాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న అన్ని పోరాటాలను సమన్వయపరిచి సంఘటితం చేయాలని ఆ పోరాటాలకు కార్మిక వర్గ నాయకత్వం సమరశీలత కీలకంగా మారాలని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ ప్రజాస్వామిక హక్కులపైన దాడి చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ వ్యవస్థలను కార్మిక హక్కులను ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం మీద ఉందని పేర్కొన్నారు. మతం ప్రాతిపదికన దేశ విభజనకు బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను మొత్తం స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ పైకి మాత్రం దేశ భక్తిగీతమైనటువంటి మాటలు మాట్లాడుతుందని విమర్శించారు. మాటల్లో దేశభక్తి చేతల్లో కార్పొరేట్ భక్తిని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రదర్శిస్తుందని ఎం.సాయిబాబు విమర్శించారు. దేశ సంపద కోసం దేశ ప్రగతి కోసం తమ శ్రమను ధారపోస్తున్న కార్మిక వర్గమే నిజమైన దేశభక్తులని పేర్కొన్నారు. దేశానికి బిజెపి వినాశకర విదానాల నుండి విముక్తి కల్పించాల్సిన బాధ్యత కార్మికులకు ఉద్యమాలపై ఉందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన సమస్యల ఉద్యమాలకు సిఐటియు నాయకత్వం వహిస్తుందని పేర్కొన్నారు. కార్మిక వర్గ పోరాటాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని, గ్రామీణ ప్రాంతాల్లోని రైతులను వ్యవసాయ కార్మికులను అసంఘటిత కార్మికులను కలుపుకొని బలమైన ఐక్య పోరాటాలను నిర్మించాలని ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు.

**-ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సింది కార్మిక ఉద్యమాలే: డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు**

దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కార్మిక ఉద్యమాలపై ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు పేర్నొన్నారు. సిఐటియు జిల్లా మహాసబల ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మికుల నాయకులు కార్మికులు అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర ఫలాలను ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవాలని అందుకోసం సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాలకు భద్రాద్రి ప్రజలు అన్ని వేళలా అండగా ఉంటారని పేర్నొన్నారు.

**-కార్మిక పక్షపాతి సిఐటియు: పి.దేశప్ప**

సీఐటియూ కార్మిక పక్షపాతి అని ఆహ్వాన సంఘం చీఫ్ పాట్రిన్ ప్రముఖ వ్యాపారవేత్త పీ.దేశప్ప పేర్కొన్నారు. నాజాయితీగా నిబద్ధతగా కార్మికులు ప్రజల సంక్షేమం కోసం పోరాడుతుందని తెలిపారు. ఎంత బలపడితే ప్రజలకు కార్మికులకు అంత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పోరాటాలకు ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, నీరజ హాస్పిటల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఆఫీస్ బ్యానర్లు జి.పద్మ, కే.బ్రహ్మాచారి, వై.వెంకటరామారావు, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాస్, ఈసం వెంకటమ్మ, ఆహ్మాన సంఘం బాధ్యులు ఎం.బి.నర్సా రెడ్డి, బండారు శరత్‌బాబు, భీమవరపు వెంకటరెడ్డి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్ జాతీయ గౌరవ దివస్ దినోత్సవం

భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :
జన్ జాతీయ గౌరవ దివస్ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని స్వాతంత్ర సమరయోధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానంతో పాటు వారం రోజుల పాటు ప్రతి ఆశ్రమం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. గురువారం జన్ జాతీయ గౌరవ దివస్ దినోత్సవ సందర్భంగా భద్రాచలంలోని ఆశ్రమ గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అమరులైన చిత్రపటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ..



బిర్సా ముండా చిన్న వయసులో ఉద్యమం చేపట్టారని ఆదివాసీలకు ఒక దాటిపై నిలవడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆమె అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో నిలిచిపోయారని ఆదివాసుల సంక్షేమానికి పోరాడిన మహావ్యక్తి అని అన్నారు. ఆదివాసుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు విడుదల చేయడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఆదివాసీల ఆచార వ్యవహారాలు మర్చిపోకుండా భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాపు(నాటు)సారా కట్టడికి ప్రత్యేక చర్యలు

**- రిపీటెడ్ నేరస్తులపై నిరంతరం నిఘా**

**- నాటుసారా తయారుచేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- మణుగూరు ఎక్సైజ్‌శాఖ సీఐ జె.రామ్మూర్తి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:



కాపు(నాటు)సారా కట్టడికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు, నాటుసారా తయారీకి పాల్పడితే వారిపై మరింతకఠినంగా వ్యవహరించి అవసరమైతే పీడీయాక్టు అమలుచేస్తామని మణుగూరు ఎక్సైజ్‌సీఐ జె.రామ్మూర్తి అన్నారు. ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడారు. నాటుసారాను సమూలంగా నిర్మూలించేందుకు ఇప్పటికే పెద్దఎత్తున దాడులు నిర్వహించినట్లు, నాటుసారా తయారీదారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మణుగూరు ఎక్సైజ్‌శాఖ పరిధిలో నాటుసారా తయారీ తగ్గిపోయిందన్నారు. కాపుసారా తయారీదారులపై కేసులు నమోదుచేసి కఠినచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు 95కేసుల్లో 105మందిని జైలుకు పంపినట్లు, 1259మందిపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. రిపీటెడ్ నేరస్తులపై నిరంతరం నిఘా పెట్టడం జరిగిందన్నారు. బైండోవర్ కేసు ఉల్లంగించిన ఇద్దరిపై కేసు నమోదుచేసి రూ.1.50లక్షలు జరిమానా విధించడం జరిగిందన్నారు. సుమారు 56మంది ముద్దాయిలతో రూ.9.16లక్షల జరిమానా కట్టించడంతోపాటు 12వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా బైండోవర్ కేసులు ఉల్లంగిస్తే రూ.2లక్షల జరిమాన విధించడం జరుగుతుందని, లేనిపక్షంలో 2సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందన్నారు. కరకగూడెం మండలంలోని కలవలనాగారం, పినపాక మండలంలోని దుగినేపల్లి, మణుగూరు మండలంలో పెద్దిపల్లి, చంద్రబాబునగర్, అశ్వాపురం మండలంలో వేములూరు, మనుబోతులపాడు గ్రామాల్లో నాటుసారా తయారుచేస్తున్నట్లు తమదృష్టికి రావడంతో ప్రత్యేక నిఘా పెట్టి దాడులు నిర్వహించి కేసులు నమోదుచేయడం జరిగిందన్నారు. ములుగు జిల్లా సరిహద్దుల్లోని కరకగూడెం, పినపాక మండలాలతో పాటు బూర్గంపాడు సరిహద్దు మండలం అశ్వాపురం వరకు ప్రత్యేక నిఘా పెట్టామని నాటుసారా తయారీకి పాల్పడితే వారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.

## సాంబశివరావు వర్ధంతి సందర్భంగా పాలు, పండ్లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నాయకులు ఏ.సాంబశివరావు ఏడవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వారి స్నేహితులు గురువారం సరోజిని వృద్ధాశ్రమంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి పాలు పండ్లు పంచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజీమ్, పసుపులేటి రామకృష్ణ మాట్లాడుతూ.. ఏ.సాంబశివరావు తెలుగుదేశం పార్టీకి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని, ముఖ్యంగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డారని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం అనునిత్యం పోరాడే వారని ఆయన లేకపోవడం తెలుగుదేశం పార్టీకి, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు తీరనిలోటు అని అన్నారు. బొడ్డు ఆనంద్, ఏ.వెంకటేశ్వరరావు, ఏ.సుధీర్, బత్తుల శ్రీనివాస్, రవికుమార్, రాజేష్, సాయి, కౌశిక్, నవీన్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం

వైద్య విభాగం, నవంబర్ 17 ప్రభాతవార్త:
తెలంగాణ సమగ్ర శిక్ష ఆర్థిఫిషియల్ లింబ్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22న భవిత కేంద్రం నయాబజార్ పాఠశాల ఆవరణంలో దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు గురువారం ఎంఈఓ మూడ్ శ్రీనివాస్ తెలిపారు. రఘునాథపాలెం మండంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల యాజమాన్యాలు దివ్యాంగులు హాజరయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. శిబిరానికి విచ్చేవారికి మధ్యాహ్న భోజనం, వారి వెంట వచ్చే వారికి బస్ చార్జీలు చెల్లించటం జరుగుతుందని వివరించారు. దివ్యాంగులు ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ, సదరం ధృవీకరణ పత్రాలు అసలు, జిరాక్స్‌లతో వెంట తీసుకురావాల్సి ఉంటుందని వివరించారు. 18 సంవత్సరాలు వయస్సు పైబడిన దివ్యాంగులు రెండు పాసుపోర్టు ఫోటోలతో వైకల్యం కనిపించే విధంగా, సదరం ధృవీకరణ పత్రం లేనివారు ప్రభుత్వ వైద్యుని వద్ద కొత్తగా ధృవీకరణ పత్రం పొంది మండల విద్యాశాఖ అధికారి లేని ఎడల ప్రధానోపాధ్యాయుల ద్వారా నిర్ధారించుకొని హాజరుకావాలని పేర్కొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదు వంద శాతం చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, నవంబర్ 17 ప్రభాతవార్త: అర్హులైన వారిని కొత్త ఓటర్లుగా నమోదు వంద శాతం చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లతో ఓటర్ల నమోదు టీఎం-33 దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఏఇఆర్ఓ ప్రత్యేక ప్రచారానికి బాధ్యునిగా నియమించాలని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులందరి నుండి ఓటర్‌గా నమోదుకు దరఖాస్తులు స్వీకరించాలని ఆయన తెలిపారు. ఓటర్ నమోదుకు కటాఫ్ తేదీలను జనవరి, ఏప్రిల్, జూల్, అక్టోబర్‌లుగా ఉన్నాయన్నారు, ఆయా తేదీల్లో 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా నమోదు కావాలని ఆయన అన్నారు. టీఎం-33 దరఖాస్తుల పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,



దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేఆలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, మున్సిపల్ కమషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రియదర్శినిలో క్యూస్పైడర్స్ నియామకాలు

ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 17



ప్రియదర్శిని మహిళల కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు సీఎస్ఈ (6), ఈసీఈ (4)ఈఈఈ (1), క్యూస్పైడర్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హైదరాబాద్‌కు ఎన్నికయ్యారు. ఎన్నికైన విద్యార్థినులకు 3.5 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటమే విద్యార్థుల యొక్క ఉత్తమ లక్షణంఅని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, హెచ్ఓడిలు నరసింహారావు, రమేష్, కుమారస్వామి, సతీష్, డాక్టర్ పి. విజయలక్ష్మి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అఫీసర్ మన్మోహన్ తివారి, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎస్‌బిఐటిఓ క్యాంపస్ టు కార్పోరేట్

ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 17 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశ్శాలలో సివిల్ విద్యార్థుల కొరకు రెండు రోజుల పాటు టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ టు కార్పోరేట్ కార్యక్రమం ముగింపు సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు కార్పోరేట్ కంపెనీలకు అనుగుణంగగా వారి సామర్థ్యాలలను పెంపోందించుకొనుటకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు కోరుకుంటే శిక్షణ కార్యక్రమాలను మరిన్ని ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి కల్పనలో అవసరమైన అన్ని సహాయ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మేలు చేస్తాయన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ అంటోని, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డాక్టర్ ఎవివి శివ ప్రసాద్, డాక్టర్ జి. సుభాష్‌చందర్, జి.ప్రవీణ్‌కుమార్, హెచ్ఓడిలు, టిపిఓ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

కార్పొరేషన్,నవంబర్ 17 ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశానుసారం గ్రంథాలయవారోత్సవాలను పురస్కరించుకొని సెంట్రల్ సిటీ లైబ్రరీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య, విద్య అంశాలపై నిర్వహించిన వ్యాసరచన కార్యక్రమం అభినందించదగ్గ విషయమని తెలిపారు. విద్యార్థులను ప్రొత్సహించే విధంగా ఇటువంటి కార్యక్రమంలో నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో శ్రేయస్సుకరమని తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో సెంట్రల్ లైబ్రరీ నందు చైర్మన్ మహమ్మద్ ఆశ్రిఫ్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన మౌళిక సదుపాయాలను అభినందించరు. ఈ కార్యక్రమంలో సుడాచైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టీఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ అఫ్జల్ హాసన్, మంత్రి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, టీఎన్జీవో మహిళా అధ్యక్షురాలు జ్యోతి, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థిక సాయం

రఘునాథపాలెం,నవంబర్ 17 ప్రభాతవార్త:



రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం వివిధ కారణాల రీత్యా అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్ సందర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5వేల చొప్పున నగదు అందజేశారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ ఇటీవల మృతి చెందారు, అలాగే గణేశ్వరం గ్రామానికి చెందిన కొర్రా సోమ్లా దశ దిన కార్యక్రమానికి హాజరై వారికి కూడా రూ. 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంటెం రామారావు, యాస నీలిమ, నాయకులు కుర్రా భాస్కర్‌రావు, మందడపు నరసింహారావు, రమేష్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకు పోరాడుదాం: ఐఎఫ్‌టియు

కార్పొరేషన్,నవంబర్ 17 ప్రభాతవార్త:

అనేక సంవత్సరాలుగా పోరాటాలు వేయించి తమ హక్కులను సాధించుకున్న కార్మికులకు నేడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వారి హక్కులను కాల రాస్తూ నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య అన్నారు. గురువారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కమిటీ కామ్రేడ్ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి. రామయ్య మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్నటువంటి హక్కులను కాల రాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ వెట్టి చాకిరి చేస్తున్నప్పటికి వారికి వేతనాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారికి ఇస్తున్నటువంటి వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని వారిని డిమాండ్ చేశారు. రోడ్ సేఫ్టీ బిల్లును రద్దు చేసి ఆటో కార్మికులకు ఇస్తున్నటువంటి ఇన్సూరెన్స్ ఐదు లక్షల నుండి 10 లక్షలు పెంచాలని వారి డిమాండ్ చేయడం జరిగింది. లేని ఏడల భవిష్యత్‌లో కార్మికుల ఐక్యం చేసి కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్, బొమ్మకంటి రమేష్, జె.మురళి, కిన్నెర నారాయణ, దున్న గురవయ్య, పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాములకు అన్నదానం

ఖమ్మం కల్చరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:




మాల దారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తుంటారు. పరమ పవిత్రమైన కార్తీక మాసంలో స్వాములు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు. దీక్షలో ఉన్న స్వాములకు బల్లేపల్లిలో గుండె హేమలత ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం ద్వారా అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు లభిస్తాయని, కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండేందుకు దోహదపడతాయని, వారిని ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఆయురారోగ్యాలు ప్రతి ఒక్కరికి లభిస్తాయనే నమ్మకం భక్తుల్లో ఉంటుంది. అందులో భాగంగానే అయ్యప్ప స్వాములకు ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదానం నిర్వహించడం గొప్ప విశేషం.



## పోలీస్ స్టేషన్ ఆకస్మీక తనిఖీ

రఘునాథపాలెం,నవంబర్ 17 ప్రభాతవార్త:

రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను గ్రామీణ రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గట్టు బస్వారెడ్డి గురువారం అకస్మీకంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులు, ఫిర్యాదు విభాగం, క్రైం రేటు, స్టేషన్ పరిసరాల వాతావరణం పరిశీలించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్షిక తనిఖీ అనంతరం పరేడ్ నిర్వహించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాచినేని రవి, ఏఎస్ఐ తోటకూర వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.






## అంకతి ఉమామహేశ్వరరావుకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*



ఖమ్మం జిల్లా పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత అంకతి ఉమామహేశ్వరరావును మణుగూరు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ కొమ్మా మధుసూదన్‌రావు నివాసంలో గురువారం మండల పురగిరి క్షత్రి పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర నాయకులు తిప్పన సిద్దులు, ఎర్రంశెట్టి ముత్తయ్య, బొలిశెట్టి విజయభాస్కర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్, జిల్లా నాయకులు శ్రీధర సర్వేశ్వరరావు, కుంచాల రాజారామ్, ఎర్రంశెట్టి నర్సింహారావు, బుడగం శ్రీనివాసరావు, బొలిశెట్టి గోపాలకృష్ణ, బొలిశెట్టి ప్రభాకర్, కటకం సతీష్, కొమ్మా సత్యనారాయణ, రామినేని ప్రసాద్, చిట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

**- మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*



అన్నదాతల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని రైతులు అభివృద్ధి చెందాలనేదే ప్రభుత్వ సంకల్పమని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దళారీ వ్యవస్థను నిర్మూలించి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తుందన్నారు. రైతులకు అన్నిరకాలుగా న్యాయం చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొండేటి రామ్మోహన్‌రావు, సర్పంచ్ తాటి సావిత్రి, ఉపసర్పంచ్ దయాకర్, సీఈవో జ్ఞానదాస్, గువ్వా రాంబాబు, పప్పుల ప్రసాద్, ఆర్.వెకటంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పోడు గ్రామ సభలు

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని జాదారావుపేట, పరికిపల్లి, మేడిపల్లి, కటుకుపల్లి హబిటేషన్‌లలో యఫ్‌ఆర్‌సి కమిటీ ఆధ్వర్యంలో అధికారులు గురువారం గ్రామ సభలను నిర్వహించారు. సభలో సర్వే చేసిన దరఖాస్తుల వివరాలు చదివి వినిపించి తీర్మాణాలు చేశారు. పోడు హక్కుల చట్టం 2005ననుసరించి 13డిసెంబర్ 2005 కన్నా ముందు పోడు చేసుకొని సాగులో ఉన్న వారికి హక్కు పత్రాలను ఇవ్వడం కోసం సర్వేను చేపట్టినట్లు వారు తెలిపారు. కావున గ్రామ సభల్లో జరిగిన తీర్మాణాలు, ప్రతిపాదనలను జిల్లా కమిటీకి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలలో సంబంధిత యఫ్‌ఆర్‌సి కమిటీ ఛైర్మన్, సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు. యఫ్‌ఆర్‌ఓలు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, యఫ్‌బిఓలు పాల్గొన్నారు.

# రక్షణకే అత్యధిక ప్రాధాన్యత

**- మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*



పనిప్రదేశంలో రక్షణకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొండాపురం భూగర్భగనిని ప్రమాదరహిత గనిగా తీర్చిదిద్దాలని ఆగని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం గుర్తింపుసంఘం, రక్షణకమిటీ సభ్యులతో కలిసి కేపీయూజీ మైన్ పనులను పరిశీలించారు. అండర్‌గ్రౌండ్‌లోని పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను కలిసి పలుసూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్క ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. తొలుత కొండాపురం భూగర్భగని తిరిగి పున:ప్రారంభం కావడానికి విశేష కృషిచేసిన ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, గని మేనేజర్ వెంకటేశ్వర్లులకు రక్షణకమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేఫ్టీ అధికారి మధుబాబు, సర్వేయర్ నబీ, విజయ్‌పాల్, శ్రీకాంత్, నరేష్, టీబీజీకేఎస్ పిట్‌కమిటీ సెక్రెటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, తేజేష్, శ్రీనివాస్, పాండురంగయ్య, గంగారాం, వెంకటేశ్వర్లు, శివప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఈ నెల 18న మోటార్‌సైకిళ్ల వేలం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*

ఈ నెల 18న మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుకున్న మూడు మోటార్‌సైకిళ్లకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ జె.రామ్మూర్తి గురువారం తెలిపారు. ఉదయం 11గంటలకు వేలంపాటు నిర్వహించబడుతుందని ఇందులో పాల్గొనేవారు సకాలంలో ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని ఆయన తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సెర్చ్

**- మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*



శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు అన్నారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శేషగిరినగర్‌లో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఉదయం 4గంటల నుంచే పోలీస్ బలగాలు గ్రామంలో మోహరించి ఇంటింటా సోదాలు నిర్వహించారు. దీంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. ప్రతిఇంట్లో ద్విచక్రవాహన పత్రాలు, ఆధార్‌కార్డులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడారు. ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. పట్టణంలో అసాంఘీక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ తనిఖీలో సరైన పత్రాలులేని 32 ద్విచక్రవాహనాలు, ఒక కారు, 3 అప్పీ ట్రాలీ ఆటోలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం ఎస్సైలు ఇ.రాజ్‌కుమార్, సముద్రాల జితేందర్, నాగుల్‌మీరా, సూరి, ఆర్ఎస్సై సురేందర్, షరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సెలవు దినాలు ఖరారు

*రఘునాథపాలెం, నవంబర్ 17 ప్రభాతవార్త:*

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 2023 రాష్ట్ర ప్రభ్బుత్వ సెలవు దినాల జాబితాను ఖరారు చేస్తూ అధికారికంగా విడుదలైంది. జనవరి నుంచి డిసెంబర్ వరకు సాధారణ, ఐచ్ఛిక సెలవును నిర్ధారిస్తూ ప్రభుత్వం ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ సెలవుల్లో ఆప్షనల్, నెగోషబుల్, ఇనిస్ట్రూమెంట్, యాక్టివ్ సెలవులను కూడా ప్రభుత్వం పరిగణంలోకి తీసుకుంటుంది. ఏడాది మొత్తం 28 సాధారణ, 24 ఐచ్ఛిక, 23 నెగోషబుల్ సెలవులు వర్తిస్తాయి. ఏడాది మొత్తం 12 నెలల్లో నూతన సంవత్సరం మొదటి రోజు, బోగి, సంక్రాంతి, రిపబ్లిక్‌డే, మహాశివరాత్రి, హోళి, ఉగాది, శ్రీరామనవమి ప్రభుత్వ సెలవు దినాలుగా పరిగణిస్తారు. అలాగే బాబు జగజ్జీవన్‌రావ్ జయంతి, గుడ్‌ఫ్రైడే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి, రంజాన్, బక్రీద్, బోనాలు, మొహర్రం, కృష్ణాష్టమి, వినాయకచవితి వంటి ప్రధాన పండుగలను సెలవులుగా ప్రభుత్వం గుర్తించింది. వీటితో పాటు మిలాద్ ఉన్ నబీ, మహాత్మ గాంధీ జయంతి, ఎంగిలిపూల బతుకమ్మ, దసరా, దీపావళి, క్రిస్మస్, డిసెంబర్ నెల 26 చివరి పండుగ దినం బాక్సింగ్‌డేగా సెలవుగా ప్రకటించింది.

## పోడుసర్వే జరగకుంటే కార్యదర్శిని సంప్రదించాలి

**- మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:*

మండలంలో సర్వేకాని పోడుసాగుదారులు గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సర్వే చేయించుకోవాలని మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. పోడుభూముల కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సాగుచేస్తున్న భూములకు సర్వే చేయకుండా ఉన్నట్లయితే వెంటనే సర్వే చేయించుకోవాలని ఇందుకోసం ఆయా పంచాయతీల్లోని కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామసభలు జరిగిన తర్వాత పోడుభుములను తిరిగి సర్వే చేయడం కుదరదన్నారు. కావున వెంటనే పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సర్వే పూర్తిచేయించుకోవాలని ఆయన తెలిపారు.

## ఫైర్ స్టేషన్ మంజూరు పట్ల హర్షం

**-అభివృద్ధి ప్రదాత రేగా**

**-పగడాల సతీష్ రెడ్డి**

*పినపాక ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పినపాక మండలానికి ఫైర్ స్టేషన్ మంజూరు చేసినందుకుగాను మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలం నుండి ఏజెన్సీ మండలంలో పలు కారణాలతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మణుగూరు నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పాల్సి వచ్చేది. ఈలోపే ప్రమాదస్తాయి పెరిగి ఆస్తి నష్టం ఎక్కువ జరిగేది. సమస్యను ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే పినపాకకు ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పినపాక, కరకగూడెం మండల ప్రజలు రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలానికి ఫైర్ స్టేషన్ మంజూరు చేయించినందుకుగాను బిఆర్ఎస్ పార్టీ తరపున మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రేగా ప్రభుత్వాన్ని ఒప్పించి సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారని ఇలాంటి ఎమ్మెల్యే ఉండటం ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.

## చూపరులను ఆకట్టుకున్న గంగిరెద్దు విన్యాసాలు

*మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో గురువారం గంగిరెద్దు విన్యాసాలు చూపరులను ఆకట్టుంది. దీంతో పలువురు గంగిరెద్దు విన్యాసాన్ని చేసేందుకు తరలి వచ్చి కనువిందుగా తిలకరించారు. రానున్న సంక్రాంతి పర్వదినాన అత్యధికంగా గంగిరెద్దులు గ్రామాల్లోని ఇండ్ల ముందర బసవన్నల వలె ప్రత్యక్షమై పండుగ వాతావరణాన్ని నింపడం ఆనవాయితీ. కాగా ప్రస్తుతం మాత్రం యామన్‌పల్లి గ్రామంలో గంగిరెద్దుల విన్యాసాలను వాటి నిర్వాహకులు జరిపిస్తున్నారు. ప్రభుత్వం గంగిరెద్దుల వారికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వసతి గృహాలను సందర్శించిన చైర్మన్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ బిసి, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి పరిశీలించారు. గురువారం తెల్లవారుజామునే వసతి గృహాలకు వెళ్లి వసతి గృహాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించడంతో పాటు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా విద్యార్థులకు తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని వివరించారు. విద్యార్థులు వసతి గృహా పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు.

**పురపాలక సిబ్బంది కష్టాన్ని గుర్తించండి: చైర్మన్**





ఇల్లెందు పురపాలకాన్ని పారిశుద్ధ్యపరంగా అహర్నిశలు కష్టపడుతున్న పురపాలక సిబ్బంది కష్టాన్ని ప్రజలు గుర్తించాలని వారి కష్టం వృథా అయ్యే విధంగా చెత్తా చెదారాన్ని ఆరుబయట వేయవద్దని పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలకం పరిధిలోని ప్రధాన రహదారులు, మురుగుకాలువను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు కాలువల్లో చెత్తాచెదారాన్ని వేయడం వల్ల మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుందని ఫలితంగా దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి పెరుగుతుందని అన్నారు. ఇళ్లలోని చెత్తను, దుఖాణాల్లోని చెత్తా చెదారాన్ని బయట వేయకూడదని స్పష్టం చేశారు. పురపాలక వాహనాల్లోనే చెత్తను వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక పారిశుద్ధ్య విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకు ఛలో ఇంద్రవెల్లి

**గుండాల, ప్రభాతవార్త:** ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన ను డిశంబర్ 9వ తేదీన ఛలో ఇంద్రవెల్లి బహింరగ సభకు లక్షలాదిగా ఆదివాసీలు తరలివచ్చి జయప్రదం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడెం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిశంబర్ 9న నిర్వహించే ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన మహాసభ విజయవంతంకై ఈ నెల 27వ తేదీన ఇల్లెందులోని మిషన్‌స్కూల్ మైదానంలో మధ్నాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించన్నుట్లు తెలిపారు. రాజ్యాంగంలోని 342 అధికరణపరంగా ఎస్టీ హోదాలేని లంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకై ఆదివాసీలంతా పోరాటాలకు సిద్ధమవ్వాలని అన్నారు. లంబాడీల వలసల వల్ల గిరిజన రిజర్వేషన్లు దోపిడికి గురవుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఏమాత్రం పట్టంచుకోవడం లేదని ఫలితంగా ఆదివాసీ గిరిజనులకు అందాల్సి న ఫలాలను లంబాడీలు ఎస్టీగా చలామణి అవుతూ ఉద్యోగ, విద్య వివిధ రంగాలలో ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులకై తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అస్తిత్వ పోరుగర్జ, ఇల్లెందులో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా నాయకులు ముక్తి కోటేశ్వర్‌రావు, మొక్కటి ప్రశాంత్, ఈసం రాంబాబు, పులసం భద్రం తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు అనుగునంగా భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇరుకు గదుల్లోనే ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భయ్యా అభిమన్యు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇల్లెందుతో పాటు జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ తదితర ప్రాంతాల్లో 200 మంది విద్యార్థులకు సరిపడా వసతులు ఉన్న భవనాల్లోనే 400 వరకు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడంతో విద్యార్థులు ఉండేందుకు ఇబ్బందికరంగా మార్చారని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యపెరగడం, సరైన వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు సకాలంలో కళాశాలకు వెల్లకపోవడం తరగతులను కోల్పోతున్నారని పేర్కొన్నారు. వసతి గృహాలు సైతం కళాశాలలకు దూరంగా ఉండటంతో వెల్లేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత ఇంజనీర్లు, అధికారులు వసతి గృహాలను సందర్శించి వెంటనే నూతన భవనాలను ఏర్పాటు చేయాలని అప్పటి వరకు అద్దెభవనాలను తీసుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, నాగరాజు, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాగూర్ లక్ష్మణ్‌సింగ్ 10వ వర్ధంతి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సిపిఎం పట్టణ నాయకులు రాగూర్ లక్ష్మణ్‌సింగ్ 10వ వర్ధంతిని సిపిఎం నాయకులు గురువారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు దేవులపల్లి యాకయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవలు చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సైతం పార్టీ కార్యాలయం కార్యదర్శిగా పార్టీ అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివన్నారు. చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు భావజాలంతో కమ్యూనిష్టుగా తన తుదిశ్వాస వరకు సిపిఎం పార్టీ కోసం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్, మన్నెం మోహన్‌రావు, వజ్జా సురేశ్, కూకట్ల శంకర్, షహీద్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు ఏరియాలో పర్యటించిన మైనింగ్ అడ్వైసర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీ, టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీలను అడ్వైజర్ (మైనింగ్) డీఎన్ ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రెండు గనుల్లో మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించిన రోజువారి ఉత్పత్తి, రవాణా గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపాదిత జేకే ఓసీ ప్రాజెక్టు విస్తరణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని తగు సలహాలు, సూచనలు అందించారు. ఆయన వెంట ఏరియా జీఎం ఎం.షాలేమురాజు, ఎస్‌వోటూ జీఎం బండి వెంకటయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, జేకే-5 ఓసీ ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, కేవోసీ ప్రాజెక్టు అధికారి ఎస్‌వీఆర్ ప్రహ్లాద్, జేకేఓసీ మేనేజర్ పూర్ణచందర్, కేవోసీ మేనేజర్ సౌరబ్ సుమన్‌లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగదారులకు జరిమానాలు



**ఇల్లెందు టౌన్, ప్రభావార్త:** ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో వాటిని వాడుతున్న పలు దుఖాణాలలో తనిఖీలు చేపట్టి పురపాలక సిబ్బంది జరిమానాలు విధించారు. గురువారం పరపాలక అధికారులు ఏర్పాటు చేసిన స్పెషల్ టీంలు పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నిషేధిత సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించే పలు దుఖాణాలకు, హోటళ్లకు సిబ్బంది జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పురపాలక సిబ్బంది మాట్లాడుతూ పురపాలకం పరిధిలో ఎవరైనా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తే జరిమానాలే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దుఖాణాదారులతో పాటు వినియోగదారులు సైతం సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం రూ.68600 జరిమానాలు విధించామని గురువారం ఒక్కరోజే రూ.9300లు జరిమానాలను విధించినట్లు పేర్కొన్నారు.

## సాతానిగూడెంలో పాముల బెడద

**భయాందోళనలో గ్రామస్తులు**

*కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామంలో పాముల బెడద నెలకొనడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. విషపు పాములు సంచరిస్తుండటంతో వ్యవసాయ కూలీలు, పిల్లలు, వృద్ధులు, రైతులు, యువజనులు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికే అప్రమత్తం అయి కొన్ని పాములను చంపి వేశారు. పంచాయతీ పాలకవర్గం పాముల బెడద నివారణకు కృషి చేయాలని తద్వారా భయాందోళనలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

# పాలకుల రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

*దమ్మపేట, నవంబర్ 17 ప్రభాతవార్త:*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో తోడెం దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలను సమీకరించడంలో ముందుండి పార్టీ అభివృద్ధికోసం పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌కు అనుకూలంగా ఆదివాసీ గిరిజనులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని అన్నారు. ఆ బిల్లు ఏజెన్సీ వాసులను చాలా నష్టపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం




పోడుభూముల సర్వేచేపట్టినప్పటికి ఆ సర్వేలో అవకతవకలు లేకుండా అరికట్టాలని అన్నారు. సాగులో ఉన్న ప్రతీఒక్కరికి హక్కుపట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు. రైతాంగానికి పంటలు చేతికివచ్చినప్పటికి మార్కెట్ యార్డులు తెరవక పోవడంతో, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం పాలకులకు రైతులపై గల సవతితల్లిప్రేమ తెలియేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం, గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, ఊకే అప్పారావు, తాటి సత్యం, బండి ఆదినారాయణ, కాక వెంకటేష్, ముత్యాలరావు, లక్ష్మి, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి భజనలు

*దమ్మపేట రూరల్ ,నవంబర్ 17 ప్రభాతవార్త :*



మండలంలోని పరిసర ప్రాంతాలలో నల్లని దీక్షా వస్త్రాలను ధరించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ మాలాధారణ చేసిన భక్తులు ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. కార్తీకమాసోత్సవం కావడంతో పవిత్రమైన ఈ ముప్పది రోజులు ఆలయాలు భక్తులతో కిటకిటలాడటం సహజం. ఐనప్పటికీ దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాముల భజనలు ప్రతి గ్రామంలో హోరెత్తిస్తున్నాయనడంలో సందేహమే లేదు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ విద్యార్దుల దశ ఉన్న యువకుల నుండి 80 సంవత్సరాల వయస్సు కలిగిన పెద్దవారు కూడా మాలాధారణ చేసి చలిలో చన్నీటి స్నానం ఆచరిస్తూ 41 రోజుల పాటు కఠిన దీక్షలు,భజనలు ముమ్మరంగా సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి స్థానిక మండల కేంద్రంలో భారీ ఏర్పాట్లతో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇంతటి మహత్కార్యాన్ని అత్యంత నియమనిష్ఠలతో, భక్తి శ్రద్దలతో మంత్రోశ్చరణతో జరిపించడానికి 39 సార్లు శబరిమల అయ్యప్ప యాత్ర చేసిన ఈ ప్రాంతానికి చెందిన మొదటి గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి స్వామిని భక్తులు ఆహ్వానించడం విశేషం. ఈ ప్రాంతంలోని చుట్టు ప్రక్కల ఉన్న పట్టణ, పల్లె ప్రాంతాలలో సైతం ఎందరికో మాలాదారణ చేయించి అక్కడ, వారిని కూడా గురుస్వాములుగా తీర్చిదిద్దగలిగారు. పట్టణ ప్రాంతంలో కొంతమంది గురుస్వాములకు ఆది గురువుగా పేరొందిన గురుస్వామి కావడంతో అయ్యప్ప భజనలు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యల్లో హాజరవుతున్నారు.

## రేషన్‌బియ్యం కోసం దర్నా



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త*
ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని సక్రమంగా అందించటం లేదంటూ మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామస్తులు గురువారం రోడ్డుపై భైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిసిసి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రేషన్ దుకాణంలో బియ్యం సరిగా ఇవ్వటం లేదని, రేషన్ షాపు పరిదిలో160 క్వింటాళ్ళ బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా 80 క్వింటాళ్లు మాత్రమే ఇస్తున్నారని, దీంతో అందరికీరేషన్ బియ్యం సక్రమంగా అందటం లేదంటూ ఆరోపించారు. విషయం తెలుసుకున్న తహాశీల్దార్ భద్రకాళి సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తుల నుండి వివరాలు తెలుసుకుని, జిసిసి ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని, అందరికీ బియ్యం అందేలా చూస్తానని హామీ ఇవ్వటంతో ఆందోళనవిరమించారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

*దమ్మపేట, నవంబర్ 17 ప్రభాతవార్త:*
మండలంలోని లబ్దిదారులకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం దమ్మపేట తహాశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని కావున నాయకులు, లబ్దిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## విద్యార్థుల సామర్ధ్యాల పెంపుదలకే తొలిమెట్టు



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
విద్యార్థులలో కనీస సామర్ధ్యాలను పెంపొందించేందుకే తొలిమెట్టు కార్యక్రమమని దీనిని విజయవంతం చేయుటకు ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం సిహెచ్ నర్సింహారావు పేర్కొన్నారు. గురువారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు విజయవంతం కావాలంటే బోధనాభ్యసన సామగ్రిని విరివిగా ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధించాలని అన్నారు. కాంప్లెక్స్ కార్యదర్శి రామినేని రాంప్రసాద్, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు ఉపాధ్యాయుల వారీగా అక్టోబర్ నెలలో జరిగిన మొదటివిడత తొలిమెట్టు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. రీసోర్సు పర్సన్ మధు మాట్లాడుతూ శిక్షణలోచెప్పిన అంశాలను పాఠశాలల్లో పూర్తిగా వినియోగించాలని ఆంగ్ల భాషా బోధనను, గణిత బోధనను, ఆటలు, అభినయంతో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోడుభూములకు గ్రామ సభలు నిర్వహించండి



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త*
పోడుభూముల వివరాలను ప్రకటించేందుకు మండల వ్యాప్తంగా పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించాలనియం.పి.డి.ఓ రేవతి అధికారులను ఆదేశించారు. గురువారం రైతువేదిక నందు రెవెన్యూ, అటవీ, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ సభలలో పోడుభూములపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 తర్వాత పోడు సాగుచేసుకున్నవారు అనర్హులని, మండల వ్యాప్తంగా 1835 మంది పోడు పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్నారని, పోడు సర్వే వివరాలతో పాటు గ్రామ సభల తీర్మానం, అర్హులు, అనర్హులను ఎలా ప్రకటించాలనే విషయంపైపలు సూచనలు చేశారు. నేటి నుండి ఈ నెల 24 వరకు ఆయా పంచాతీల వారీగా సభలు జరుగుతాయని, పోడు సాగుదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ భద్రకాళి, యఫ్.ఆర్వో శ్రీనివాసరావు,యం.పి.ఓ షబ్నా, కార్యదర్శులు,సర్పంచులు పాల్గొన్నారు.




## వీరయ్యకు పోడుభూమి సమస్యపై వినతి



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో నెలకొన్న పోడుభూమి సమస్యపై టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొందెం వీరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆసుపాక గ్రామంలో సుమారు 100ఎకరాల పోడుభూమిని నమ్మి 40ఏళ్ళుగా జీవనం సాగిస్తున్న 30గిరిజన కుటుంబాలకు చెందిన పోడుబూమిని సర్వేచేయకుండా ఇబ్బంది పెడుతున్నారని వారి భూములను సర్వేచేయించి పట్టాలు ఇప్పించాలని కోరారు. కాగా ఈ విషయాన్ని ఐటిడిఎ పిఓ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు గ్రామస్థుల కృతజ్ఞతలు



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఊట్లపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తగంగారం గ్రామస్థులు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగంగారం గ్రామంలో 10సంవత్సరాలుగా విద్యుత్ లేక చీకటిలో బ్రతుకుతూ ఇబ్బంది పడుతున్న తరుణంలో స్పందించిన ఎమ్మెల్యే ఐటిడిఎ పిఓతో మాట్లాడి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయకపురం ఎస్సీకాలనీలో పోలీస్ కార్డన్ సర్చ్



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట పోలీస్‌శాఖ ఆద్వర్యంలో మండల పరిధిలోని వినాయకపురం ఎస్సీ కాలనీలో గురువారం కార్డన్ సర్చ్ కార్యక్రమం జరిపారు. సిఐ బాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, సబ్బంది ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక సోదాలు చేశారు. 60 గృహ సముదాయాల్లో వ్యక్తుల వివరాలు, వారి వద్ద గల వాహనాలు, ఆ వాహనాలకు సంబంధించిన కాగితాలు, నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలను తనిఖీలు చేశారు. అనంతరం సిఐ బాలకృష్ణ గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన ప్రాంతాల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# టిఎన్‌జీవోస్ నూతన కార్యవర్గం ఎన్నిక



వైరా,నవంబర్16,ప్రభాతవార్త: టిఎన్‌జీవోస్ వైరా తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం వైరాలోని రైతువేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిఎన్‌జీవోస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్, సెక్రటరీ సాగర్, కేంద్ర ఆర్గనైజింగ్ నందగిరి, మహిళా విభాగం అధ్యక్షులు జోనయతి ముఖ్య అతిధులుగా హాజరై వివిధ విభాగాలకు చెందిన జిల్లా నాయకుల సమక్షంలో బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వైరఆ తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా మిద్దె నాగశివస్వప్న, సెక్రటరీగా పడాల రాజేష్, వైస్ ప్రెసిడెంట్‌గా జ్యోతిరత్నం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంశీకృష్ణ, జాయింట్ సెక్రటరీగా శ్రీదేవి, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా సైదులు, కల్చరల్ సెక్రటరీగా గీతాబాయి, ఈసి మెంబర్‌గా మండారి లక్ష్మీకుమారిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా టిఎన్‌జీవోస్ అఫ్జల్‌హసన్, కార్యదర్శి సాగర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్, కార్యదర్శి సార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నందగిరి శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దారావత్ భాస్కర్, నగర అధ్యక్షులు నాగుల్‌మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, జ్యోతి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు విజయ్‌ప్రకాష్, ట్రెజరర్ రవితేజ, కల్లూరు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి వాజిరుద్దిన్, సవర్జుంగ్ పాల్, పాలేరు కార్యదర్శి వెంకట్‌రెడినడ, మల్లీశ్వరి, శ్రీనివాసరావు, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు ఫిరంగి శ్రీను, కరణ్‌సింగ్, పురుషోత్తంరెడినడ, బుద్దా రామకృష్ణ, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్, మైనార్టీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు రజబ్‌అలి, కార్యదర్శులు పాల్గొన్నారు.




## నూతన అటవీ సంరక్షణ చట్టం రద్దుకు పోరాటం




కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 16

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకవస్తున్న 2022 నూతన అటవీ సంరక్షణ చట్టం రద్దుకు పోరాడాలని ఎఐకెఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లి, జమాళ్లపల్లి గ్రామాలలో బుధవారం ఆదివాసీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటి పిలుపులో భాగంగా నూతన అటవీ సంరక్షణ బిల్లు ప్రతులను దగ్గం చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పాల్గొన్న వై ప్రకాష్ మాట్లాడుతూ ఆదివాసీ జార్ఖండ వీరుడు బీరసా ముండా 147వ జన్మదిన పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. గ్రామాలలో ఆదివాసీ హక్కుల పరిరక్షణకు అందరూ ఐక్యంగా పోరాడాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. గిరిజనేతరులు పేద ప్రజలు ఈ పోరాటంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ తెల్లదొరల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీ గోండు రాజ్యం స్వయంపాలన, భూమిపై హక్కుల కోసం పోరాడి బీర్సా ముండా ప్రాణాలు కోల్పోయాడన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కే శ్రీనివాసరెడ్డి, అలెం గురువయ్య, చంద్రయ్య, రాంబాబు, బైరమల్లు, లక్ష్మయ్య , నాగేశ్వరరావు, సంపత్, సుగుణ, కోటమ్మ పాల్గొన్నారు.

## తప్పుడు ధృవపత్రాలతో చేసిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి



వైరా,నవంబర్16,ప్రభాతవార్త: వైరా మున్సిపాల్ కార్యాలయం ముందు తప్పుడు ధృవపత్రాలతో చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని బుధవారం నిరహారదీక్ష కొనసాగించారు. గండగలపాడు గ్రామానికి చెందిన ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, నాగమణి దంపతులు తమ స్థలాన్ని ఆక్రమించి తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపిస్తూ నిరహారదీక్ష చేశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ రమణకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. తప్పుడు ధృవపత్రాలతో ఇచ్చిన వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని, తప్పుడు పత్రాలతో చేసిన రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, ఇమ్మడి సుధీర్, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతి, గుడిమెట్ల రజిత, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్‌రావు, కొంగర సుధాకర్, తోట క్రిష్ణవేణి, రాచబంటి విజయ, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో ఉచిత ఆయుర్వేద శిబిరం




కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 16

కారేపల్లిలోగల కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఆయుర్వేద ఉచిత శిబిరంతో పాటు ఆయుష్, ఆరోగ్య కరదీపక పుస్తకాలను విద్యార్ధినీలకు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా విద్యార్ధులకు ఆరోగ్య సమస్యలపై అవగాహనతో పాటు మందులను అందజేసారు. ఈ సందర్బంగా వైద్యసిబ్బంది స్వాతి, ప్రభాకర్, సుధారాణిలు మాట్లాడుతూ క్రమం తప్పకుండా వివిధ రకాల వ్యాధులకు ఆయుర్వేద మందులు వినియోగిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని చెప్పారు. ప్రభుత్వం ఆయుర్వేదిక మందులను ఉచితంగానే అందజేస్తు ందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుర్వేదం వైద్యం పట్ల అవగాహన కల్పించే క్రమంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి మందుల వినియోగం ప్రాధాన్యతపై చైతన్యం కల్గిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం శ్యామల, కెజిబివి ప్రత్యేక అధికారిణి ఝాన్సీ సౌజన్య, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 16

కారేపల్లిలోగల వైఎస్‌ఎన్ గార్డెన్‌లో గురువారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్‌చే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు మండల తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు తెలిపారు. మండల పరిదిలోని పలుగ్రామాలలో 37 మంది లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు సింగరేణి మండలంలో ఇప్పటివరకు సుమారు రూ. 15 కోట్లకు పైగా లబ్దిదారులకు చెక్కులు అందజేసినట్లు చెప్పారు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

# అధిక సాంద్రతలో పత్తి సాగు లాభదాయకం

**అన్నదాతలకు ఖర్చు తక్కువ... దిగుబడులు ఎక్కువ- పండితాపురం వ్యవసాయ క్షేత్ర దినోత్సవంలో జెడీఏ సరిత, డీఏవో శ్రీనివాస్‌రెడ్డి**






కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త: అధిక సాంద్రతలో పత్తి సాగు జిల్లాలో రైతులకు లాభదాయకంగా ఉందని జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జీ అధికారి భూక్యా సరిత, ఏడీఏ టెక్నికల్ డీఏవో ఆఫీసుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి, రఘునాథపాలెం ఏవో ఇంటూరి భాస్కర్‌లు స్పష్టం చేశారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బుధవారం డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, ఆదర్శ రైతు మేకల మల్లిబాబు యాదవ్ అధిక సాంద్రతలో చేపట్టిన పత్తి సాగులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూజీవీడు సీడ్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన వ్యవసాయ క్షేత్ర దినోత్సవంలో వారు పాల్గొని ప్రసంగించారు. రైతు మల్లిబాబు యాదవ్ చేపట్టిన సాగు పద్దతులు, పాటించిన వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు, అధిక సాంద్రత పద్దతిలో పత్తిసాగు ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. సరైన పద్దతిలో ఆదర్శవంతంగా సాగు చేసి అన్నదాతలకు స్ఫూర్తిగా నిలిచినందుకు మల్లిబాబు యాదవ్‌ను ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అధిక సాంద్రత పత్తి సాగు వలన త్వరగా కాపునిచ్చి ఒకేసారి కాయలు పగులుతాయని, పింజ పొడవు అధికంగా ఉంటుందని, పత్తి తీయుట కూడా సులభంగా ఉంటుందన్నారు. విత్తుటకు సైతం అనుకూలంగా ఉంటుందన్నారు. బరువైన పద్దతిలో పెద్ద పత్తికాయలు ఏర్పడతాయన్నారు. రసం పీల్చే పురుగుల ఉధృతిని తట్టుకుంటుందని, తేలికపాటి లవణ నేలల్లో వర్షాధార పరిస్దితులలో అధిక దిగుబడికి అవకాశం ఉంటుందన్నారు. అత్యధిక దూది శాతం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలోనే కామేపల్లి మండలం ఈ తరహా పత్తి సాగులో ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. రైతులు సాగు చేపట్టేందుకు ప్రోత్సహించిన ,ప్రభుత్వ ఆశయము నెరవేర్చేందుకు తోడ్పడిన ఏవో బి.తారాదేవి, ఏఈవోల కృషి పట్టుదలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమలో ఆర్ఎం వెన్న రమణారెడ్డి, ఏరియా మేనేజర్ ఊట్ల కృష్ణారావు, ఎస్‌వో నూకల వెంకటరెడ్డి, ఖమ్మం డివిజన్ వ్యవసాయ విస్తరణాధికారులు బి.మహేష్, బి.జగదీశ్వర్‌రావు, కిన్నెర ప్రతిభ, పి.వేదిత, ఉష, శివ, వ్యాస్, కార్తీక్, రవి, సాయి, సిరన్‌మై, అనూష, సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, రైతుబంధు కోఆర్డినేటర్ బానోత్ నర్సింహానాయక్, ఆత్మ డైరెక్టర్ ముత్తిబోయిన రామ్మూర్తి, ఏడీఏ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ ధనూరి బాలరాజు, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్, మేకల మహేష్, మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకే తొలి మెట్టు

### ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త: విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకే తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. కామేపల్లి రైతు వేదికలో బుధవారం తొలిమెట్టు కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు కనీస అభ్యాసన సామార్ధ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. కాంప్లెక్స్ స్దాయిలో నిర్వహించిన ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల్ రిసోర్స్ టీచర్స్, మండల నోడల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుల అభినందన సభలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలి

### ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

*కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ పార్టీ నుండి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొట్టమొదటి సారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి ఈ నెల 18న విచ్చేయుచున్న బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి రాజ్యసభ సభ్యులకు ఘన స్వాగతం పలకాలని, జిల్లా ఇద్దరు రాజ్యసభ్యులను అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. సత్తుపల్లిలో జేవీఆర్ కళాశాల



ఆవరణలో ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేయాలని బుధవారం కల్లూరులో నిర్వహించిన టీఆర్ఎస్ పట్టణ కమిటీ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేజర్



గ్రామపంచాయితీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ వార్డుల కమిటీలు, అనుబంధ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయిల్ ఫాం పంట పెంపుదల విస్తీర్ణం గురించి అవగాహన

*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 16*

మండల పరిధిలోని తల్లాడ రైతువేదికలో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు.నరసింహారావు ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు మండలంలో అయిల్ ఫామ్ పంట విస్తీర్ణం పెంపుదల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా అయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్‌ను రాయితీపై అందజేనస్తున్నారని అదేవిధంగా అయిల్ ఫామ్ పంట సాగు చేయదలచిన రైతులకు మొక్కలకు 173 రూపాయలు ప్రభుత్వం చెల్లించగా రైతు వాటా కింద 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అలాగే ఎకరానికి 57 మొక్కలు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సాగు నిర్వహణ ఖర్చుల నిమిత్తం సంవత్సరానికి 2100 రూపాయలను 4 సంవత్సరాల పాటు ప్రభుత్వం అందజేస్తుందని అంతర పంటసాగు చేస్తున్న రైతులకు కూడా వర్తిస్తుందని దానితోపాటు డ్రిప్ కోసం ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం,చిన్న



సన్నకారు రైతులకు 90శాతం,ఇతర రైతులకు 90 శాతం సబ్సిడి, ఇతర రైతులకు 80శాతం సబ్సిడి ద్వారా డ్రిప్ పరికరాలు పొందవచ్చని చెప్పారు. ఆసక్తి గల రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అలాగే దరఖాస్తులను వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికాకి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారి ఎండి తాజుద్దీన్, ఉద్యావనవన అధికారణి మీనాక్షి, తల్లాడ మండల ఎవోలు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధుల గలవారి గుర్తింపు

*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 16*

తల్లాడ పిహెచ్‌సి పరిధిలోని వైద్య సిబ్బంది ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజస్ సొసైటీ బాద్యులు డాక్టర్ కె ముత్యాల రామయ్య, డాక్టర్ వి నవ్యకాంత్‌చే బుధవారం అరుదైన వ్యాధుల వారిని గుర్తించే విషయంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ

దేశంలో కొంతమంది అరుదైన వ్యాధులతో బాధపడుతున్నారని, వారికి ఆ వ్యాధికి సంబందించిన వైద్య సహాయం ఎక్కడ అందుతుందో వారికి సంబందించిన వైద్య సలహాలు ఎవరు ఇస్తారో తెలియక ఇబ్బంది పడుతున్నారు. వారికి సహియం చయడం, అలాంటి వ్యాధులలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంత మంది పనిచేస్తున్నారో గుర్తించి వారికి వైద్యపరమైన సహాయం అందించటం కోసం ఆశా కార్యకర్తలు సర్వే నిర్వహించాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఆ సంస్త బాద్యులు మల్లీడు కోటేశ్వరరావు, రమేష్, రామారావు, హెల్త్ సూపర్వైజర్ కె పెద్దపుల్లయ్య, రవి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో 110 మంది విద్యార్ధులకు కంటి పరీక్షలు

*కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110మంది విద్యార్ధులకు నేత్ర వైద్యాధికారి దూడం మహేంద్రబాబు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ సారథ్యంలో మహేంద్రబాబు, వైద్యసిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు.విద్యార్ధులకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు చేశారు.అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.కంటి జబ్బుల పట్ల విద్యార్ధులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ప్రభుత్వ వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు.దేహానికి కళ్ళే దీపమన్నారు.రంగుల ప్రపంచాన్ని వీక్షించడం, విద్యాబుద్దులు నేర్చుకొని భావి జీవితాన్ని బంగారుమయం చేసుకునేందుకు



కళ్లే మూలాధారం అన్నారు.దృష్టిలోపంతో బాధపడుతున్న విద్యార్ధులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు.పలువురికి కళ్ళజోళ్ళు కూడా అవసరమని గుర్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు బండారు కృష్ణమోహన్, స్థానిక హెల్త్ అసిస్టెంట్ రవిరాజశేఖర్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు కార్డు తీసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లాలో అతి కొద్ది మంది మాత్రమే నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు కార్డు తీసుకున్నారని ప్రతి ఒక్క నిరుద్యోగి తప్పక ఎంప్లాయిమెంటు కార్డు కలిగి ఉండాలని జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి ఆర్డీఎస్వీ రామకృష్ణ తెలిపారు. ఈ మధ్య కాలంలో జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక్కసారి ఎంప్లాయిమెంటు కార్డు తీసుకుంటే మరల రెన్యువల్ చేసుకోవలసిన అవసరం లేదని, ఎంప్లాయిమెంటు కార్డు తీసుకున్న వారి వయస్సు 54 సం॥లు వచ్చే వరకు లేదా ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు చెల్లుబాటు అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.




## కుర్నవల్లిలో అయ్యప్ప పూజా కార్యక్రమం



*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 16*

మండల పరిదిలోని కుర్నవల్లి గ్రామంలో అయిలూరి వెంకట కోటిరెడ్డి నివాసంలో బుధవారం అయ్యప్ప పూజా కార్యక్రమంలో అయ్యప్ప భిక్ష కార్యక్రమంలో జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఎంపిటిసి అన్నెం కోటిరెడ్డి, సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు, సొసైటీ ప్రెసిడెంటు అయిలూరి ప్రదీప్‌రెడ్డి, గురుస్వామి గురల రమణారెడ్డి, టిఎస్ఆర్‌వై జిల్లా కన్వీనర్ దిలీప , అయిలూరి భిక్షమయ్య రెడ్డి, అయిలూరి రాజశేఖర్‌రెడ్డి, పోతురాజు కోటయ్య పాల్గొన్నారు.

## అయ్యప్పల ఇరుముడిలో పాల్గొన్న సండ్ర



*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 16*

మండల పరిధిలోని గొల్లగూడెంకు చెందిన అయ్యప్ప మాలాధారులకు రామాలయంలో ఇరుముడి వైభవంగా నిర్వహించారు. శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అయ్యప్పలు శరణుఘోష చేస్తూ భక్తి పారవశ్యంతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తెరాస మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, రైతుబందు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల , వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్ నారపోగు వెంకట , బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరి వీరకృష్ణ, జోనల్ అధ్యక్షులు కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, బద్దం కోటిరెడ్డి,నాయుడు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## కల్వర్టు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించండి

*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 16*

గత ఏడాది కురిసిన బారీ వర్షాలకు మండల పరిదిలోని మంగాపురం నుండి గొల్లగూడెంకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు మధ్యలో ఉన్న పంట కాలువ డ్యామేజ్ అవ్వడంతో శాశ్వత పరిష్కారం కోసం కల్వర్టు నిర్మాణం చేయాలని ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య రాష్ట్ర ప్రభుత్వం నుండి కోటి 10లక్షల నిధులు మంజూరు చేసారు. పనులను త్వరలోనే ప్రారంబించాలని ఎంఎల్‌ఏ అధికారులను ఆదేశించారు. రైతుల సమస్యలను తెలుసుకుని అడిగిన వెంటనే సత్వరమే స్పందించి ప్రభుత్వం నుంఇ నిధులు మంజూరు చేయించినందుకు ఎంపిపి దొడ్డా , మండల పార్టీ ఎంఎల్‌ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నారపోగు వెంకటేశ్వర్లు, తెరాస మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, దూపాటి భద్రరాజు, జొన్నలగడ్డ కిరణ్‌బాబు, కోడూరు వీర కృష్ణ, కేతినేని చలపతిరావు, వరపర్ల ఉదయ్‌కుమార్, గుండ్ల

# 20న మున్నూరు కాపు వన మహోత్సవం: పారా

*ఖమ్మం రూరల్,నవంబర్ 17 ప్రభాతవార్త:* మున్నూరు కాపు వన వహోత్స వం ఈ నెల 20న భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు తెలిపారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జి పక్కన గల కాళ్ళ రామారావు మామిడి తోటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేదీ ఆదివారం జరగనున్న మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా జిల్లాలోని మున్నూరు కాపు సోదరీ సోదరులు కుటుంబ సమేతంగా కలిసి వచ్చి వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సంవత్స రం లాగానే ఈ సంవత్స రం కూడా వన సమారాధన



కార్యక్రమాన్ని కాళ్ళ రామారావు తోటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వాసి అయిన వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభకు ఎన్నికైన సందర్భంగా వేలాది బైక్‌లతో ర్యాలీగా మామిడి తోట వరకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని మంత్రులను,ఎమ్మెల్యేలను, నాయకులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్,ఎంపీ కె.కేశవరావు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్,ఎంపీలు ధర్మపూరి అరవింద్, కోవా లక్ష్మణ్,కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు,ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జోగు రామన్న తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.వన సమారాధన కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రామ్‌కు ప్రముఖ గాయని శ్రావణ భార్గవి,రేలా రేలా గంగా తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు జిల్లా నేతలు కలిశెట్టి విజయ్‌కుమార్,సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్,ఆకుల గాంధీ,ఆర్జేసీ కృష్ణ,నరసయ్య,జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ,పారా ఉదయ్‌కుమార్,మేకల భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళ కృషితో పాలేరు వాగుపై మరో చెక్ డ్యాం

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని సుద్దవాగుతండా గ్రామ పరిధిలో ముజాహిద్‌పురం శివారులో పాలేరు వాగుపై చెక్ డ్యాం ఏర్పాటుపై పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సూచనల మేరకు చెక్ డ్యాం ఏర్పాటు ప్రతిపాధిత స్థలాన్ని ఇరిగేషన్ భూగర్భ జల శాఖల అధికారులు గురువారం పాలేరు వాగును పరిశీలించి వాగుపై చెక్ డ్యాం నిర్మించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.ఆ ప్రాంత రైతులు సాగునీరు లేక ఇబ్బందులు ఎదురొనకంటుంటే ఎమ్మెల్యే కందాళ కృషితో ఒక చెక్ డ్యాం నిర్మించారు. ఆ ప్రాంత రైతులు పంటలు సాగు చేసుకుంటూ ఎంతో ఆనందంగా ఉన్నారు. కానీ వేసవికాలంలో



వేసంగి సాగులో ఒక చెక్ డ్యాం నీళ్ళు సరిపోకుండా సాగునీరుకి ఇబ్బంది అవుతుందని గుర్తించిన ఎమ్మెల్యే కందాళ ఆ ప్రాంత రైతులకు సాగునీరు శాశ్వత పరిష్కారం కోసం రెండు చెక్ డ్యాం నిర్మించేందుకు అధికారులు పాలేరు వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, శ్రీను భూగర్భజల



శాఖ విష్ణు స్థానిక టీఆర్ఎస్ యువజన అధ్యక్షులు బానోతు మోహన్ సుద్దవాగు తండా టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు మోహన్, సుద్దవాగు తండా టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు పాచనాయక్, స్థానిక రైతులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

*నేలకొండపల్లి, న ప్రభాతవార్త:* ఈ నెల 17, 18, 19 తేదీలలో కార్తీకమాసంను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంలోని శ్రీపార్వతీ సమేత ఉత్తరేశ్వరస్వామి దేవస్థానం నందు చేపట్టిన శ్రీనవచండీ సహిత, మహరుద్రయాగ మహోత్స వాలలో భాగంగా గురువారం ఏకాదశ రుద్రఅభిషేకం ఘనంగా నిర్వహించారు. దేవాలయం నందు ఉదయం 8గంటల నుంచి వేదపారాయణం, ఆలయ ప్రదక్షిణ, గోపూజ, దేవతానుజ్ఞ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, యాగసంకల్పం, పుణ్యహవాచనం, పంచగవ్యము, అఖండస్థాపన, ధీక్షాధారణ, రక్షాభందనం, ప్రధాన మండపం



ఆరాధన, నవకలశస్థాపన, త్రిశూలపూజ, వాస్తుపూజ, మహన్యాస పారాయణం, ఏకాదశ రుద్రపారాయణం, ఏకాదశరుద్ర అభిషేకం, మృత్స ంగ్రృహనము, అంకురారాపణం, అగ్నిప్రతిష్టాపన, ద్వాదశపాత్రాసాదన, ఏకాదశ రుద్రహోమాలు, నీరాజన మంత్రపుష్పాలు, వేదస్వస్తి, చతుర్వేద పారాయణం, భక్తులకు తీర్ధప్రసాదాల వినియోగంనునిర్వహించారు. త్రివతాధిక ప్రతిష్టాచార్య, ఆగమ యువకిశోర, శైవాగమ విద్యావాచస్పతి, ఆగమ ప్రవరగ్రహీత, ఆగమ బ్రహ్మశ్రీ మునగలేటి వంశీ శర్మ బ్రహ్మత్వమున, ఆలయ అర్చకులు కొడవటికంటి శివయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, పాలకవర్గ సభ్యులు దేవరశెట్టి సీత, సామాల కోటేశ్వరరావు, గడ్డం గురవయ్య, పగిడికత్తుల సీతారాములు, భక్తులు పాల్గొన్నారు.

## పథకాల అమలు పై కేంద్ర బృందం పరిశీలన



*నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:* మంద్రాజుపలి ్ల గ్రామంలో అమలు జరుగుతున్న వివిద ప్రభుత్వ పథకాల అమలు తీరును నాలువ రోజైన గురువారం కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించింది. కేంద్ర అధికారుల బృందం ప్రతినిధులు మిధున్‌బర్మన్, పియూష్‌సింగ్, పవన్, తేజేంద్రసింగ్‌లు గ్రామంలో పలు అంశాల పై అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రైతువేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కే.జమలారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మంగ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి

## దాడిపై విచారణ చేపట్టాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 17, ప్రభాతవార్త:* ఇటీవల మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రవళికను తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సూర్యం



విద్యార్థిని మెడ నరాలపై బలంగా కొట్టడంతో స్పృహ తప్పి వెంటనే కిందపడిపోవడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారని ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని నాయకులు పరామర్శించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్య, గిరిజనాధికారి సత్యవతిలకు ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలపై విన్నవించుకున్నారు.




## తొలిమెట్టును ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి



*తిరుమలాయపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త :* తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని రాష్ట్ర పరిశీలకులు ఎస్ శ్రీనివాసాచారి అన్నారు. మండలంలోని పిండిప్రోలు కాంప్లెక్స్ పరిధిలోని పలువురు ఉపాధ్యాయులకు స్థానిక జడ్పీ హైస్కూల్‌లో గురువారం రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... తొలిమెట్టు నిర్వహణలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠ్యప్రణాళికను రాయాలని, అదే విదంగా తరగతి గదిలో బోధనా అభ్యసన సామాగ్రిని ఏర్పాటు చేసుకుని బోధన చేయాలని సూచించారు. ఏఎంఓ కె రవి, మండల విద్యాశాఖాధికారి బి రామాచారి మాట్లాడుతూ... ఈ నెలాఖరులోగా సరళ పదాలు, ఒక అంకె సంఖ్యలు, రెండు అంకెల సంఖనయలతో కూడికలు, తీసివేతలు నేర్పించాలని తెలిపారు. నోడల్ అధికారి వాసిరెడ్డి జ్యోతి సామర్ధ్యం, సూక్ష్మ సామర్ధ్యం అంటే ఏమిటి...? అభ్యసన ఫలితాలు విద్యార్థులు హాజరు మెరుగుపరుచు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి లక్ష్మీ, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల్ని బీసీ-డి నుంచి బీసీ-ఏకు మార్చాలి...



*తిరుమలాయపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40శాతం ఉన్న ముదిరాజ్ కులస్తుల్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చి ముదిరాజులను ఆర్ధికంగా ఆధుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ నాయకులు కైలాసపు వెంకటేశ్వర్లు గురువారం కోరారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఈ నెల 21న తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని, ఆ రోజు జరిగే జెండా ఆవిష్కరణలో ముదిరాజులు పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ.... ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చాలని, మత్స్య సంరక్షణ చట్టం ఏరానపటు చేయాలని, తెలంగాణ మత్స్యశాఖకు రూ. 3వేల కోట్లు కేటాయించి మత్స్యకార కుటుంబాలను ఆధుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంగా వెంకన్న, పోతేబోయిన ఏడుకొండలు, తోట సురేష్, లింగంపల్లి సురేష్, పోలేబోయిన రామకృష్ణ, పోలేబోయిన ముత్యాలు, తురక వెంకన్న, తోట వీరన్న, లింగపల్లి వీరస్వామి, గుండ్లపల్లి శివ, సురబోయిన పవన్, పోలేబోయిన శ్యాంబాబు, శీలం వీరబాబు, లింగంపల్లి నాగరాజు, బండి ఎల్లయ్య, పోలేబోయిన స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఊకల్ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలి

*రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త* మండలంలోని ఊకల్ గ్రామానికి తొర్రూరు నుండి(సన్నూర్,ఊకల్,మైలారం,రాయపర్తి) మీదుగా బస్ సౌకర్యం పునరుద్ధరణ చేయాలని గ్రామస్తులు తొర్రూర్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, సర్పంచ్ కుంచారపు హరినాధ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య, ఉప సర్పంచ్ బైరు యాకయ్య, ముఖ్య నాయకులు సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో వైద్యుల తీరుపై ప్రస్తావిస్తా

- నిద్రమత్తులో ఉందా..కోమాలో ఉందా
- అంబులెన్స్ నిరాకరించిన వారిపై చర్యలు
- ద్విచక్ర వాహనంపై శవం తరలింపు
- గిరిజన బాలిక సుఖి మృతిపై సమగ్ర విచారణ
- గిరిజనులకు అందని వైద్య సదుపాయాలు
- ఆరోగ్యశాఖ మంత్రి సందర్శించాలి
- బాధిత కుటుంబానికి భట్టి పరామర్శ



వైద్య విభాగం,నవంబర్ 16ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరు అస్తవ్యస్థంగా ఉందని కాంగ్రెస్ శాసనసభపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తులో ఉందా.. కోమాలో ఉందా అర్థం కావటం లేదని మండిపడ్డారు.మారుమూల గిరిజనులకు అందాల్సిన వైద్య సదుపాయాలు అందకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనగూడెం గ్రామ సమస్యల తీరు తెన్నులు సకాలంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో మూడెండ్ల ముక్కుపచ్చలారని బాలిక మృతిపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.బాధ్యత కలిగిన వైద్యులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో సకాలంలో వైద్యం అందక మృతి చెందిన బాలిక మృతదేహాన్ని స్వగ్రామం తీసుకురావటానికి కూడా అంబులెన్స్ ఇవ్వటానికి నిరాకరించారని ఆయన ఒకింత అధికారులను సున్నితంగా మందలించిన సారాంశ వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్వాకం, వారి వ్యవహార శైలిని తీవ్రంగా దుయ్యబడుతూ స్వయంగా ఓమారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి సదరు బాలిక మృతిపై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం కొత్త మేడేపల్లి గ్రామానికి చెందిన గిరిజన బాలిక సుక్కి (3) సరైన వైద్యం లభించకపోవడంతో ఇటీవల ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. ఆతరువాత శవాన్ని తీసుకువెళ్లడానికి అంబులెన్స్ కోసం కాళ్లా, వేళ్లా పడినా అయిన కన్నీళ్లకు అధికారులు చలించలేదు.సమీపాన ఉన్న ప్రైవేట్ వాహనాన్ని కిరాయికి తీసుకొని స్వగ్రామం వెళ్లటానికి చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో ఆర్థిక స్థోమత లేక కాయకష్టం చేసుకొని రెక్కల కష్టం మీదనే కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి ఏమి చేయాలో తోచక ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై కూతురును మధ్యలో కూర్చొబెట్టుకొని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం రావటం జరిగింది. తీరా సకాలంలో వైద్యం అందని కారణంగా బాలిక మృతి చెందింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో చేతులు జోడించి అంబులెన్స్ కోసం నిరీక్షించారు. తీరా అంబులెన్స్ దొరక్కపోవడంతో తిరిగి బాలిక సుక్కి తండ్రి మల్లయ్య తన మోటార్ సైకిల్‌పై మృతదేహంతో కొత్త మేడేపల్లి గ్రామానికి చేరుకోవడం జరిగింది. ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో వచ్చిన కథనాలపై తీవ్రంగా స్పందించిన మల్లు భట్టివిక్రమార్క బాధిత కుటుంబాన్ని



పరామర్శించటానికి ఆ గ్రామాన్ని సందర్శించారు. సీఎల్పీ భట్టి బృందం అక్కడికి చేరుకోగానే ఆయనను చుట్టుముట్టి కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామ భూ భౌగోళిక పరిస్థితులు, కుటుంబ స్థితిగతులు, సుక్కి మరణానికి సంబంధించిన వివరాలను మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. తన కుమార్తెకు జ్వరం రావటం వల్ల ఈ నెల 4వ తేదీన ఫిట్స్ రావటంతో వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో వారు రావటానికి నిరాకరించారు. కొత్త మేడేపల్లి గ్రామం నుంచి మోటార్ సైకిల్‌పై మండల కేంద్రమైన ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లటం జరిగింది. వైద్యులు పరీక్షించి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఖమ్మం తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లటానికి ప్రభుత్వ వైద్యులను బ్రతిమిలాడటం జరిగింది. కనీసం తాను ఫోన్ చేస్తే అంబులెన్స్ రావటం లేదని, మీరైనా పిలిపించి ఖమ్మం పంపించాలని తన గోడును వెల్లబోసుకున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆసుపత్రి వైద్యులు సకాలంలో అడ్మిట్ చేసుకోకుండా జాప్యం చేశారని, దీంతో వైద్యం అందకపోవడంతో తన కుమార్తె మరణించిందని మల్లయ్య విలపిస్తూ భట్టి విక్రమార్కకు వివరించారు. ఆ తరువాత ప్రైవేట్ అంబులెన్స్ కోసం ప్రయత్నించగా వారు రూ. 5వేలు కిరాయి ఇస్తే వస్తామని చెప్పటంతో అంత ఇచ్చే స్థోమత తన వద్ద చేతిలో బస్సు చార్జీలు మినహా పెద్దగా డబ్బులు లేవని తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మేడేపల్లి గ్రామానికి కుమార్తె శవాన్ని ద్విచక్ర వాహనంపై తరలించిన తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన భట్టి విక్రమార్క బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల గిరిజన బాలిక మృతి చెందటం చాలా బాధకరమన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తక్షణమే మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ నెలకొని ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మేడేపల్లి గిరిజన బాలిక మృతి చెందిన ఘటనలో వైద్యాధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యాన్ని నిలదీస్తానన్నారు. గిరిజన సంక్షేమశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల బాల వెలుగు పాఠశాల కూడా మూతపడిందని, వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గ్రామాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కూడిన బృందం అక్కడికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించి సరైన సమయంలో వైద్యం అందక మృతి చెందిన బాలిక కుటుంబ సభ్యులను విచారించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వ హయంలో వైద్యం అందక గిరిజనులు పిట్టల్లా రాలిపోతున్నారని, వైద్యం పేదలకు అందని ద్రాక్షగా ఉందన్నారు. గుత్తికోయలు నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో సరైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడి స్థితిగతులు, విద్య,వైద్యం, రహదారి, మౌళిక వసతులు కల్పించటానికి ప్రభుత్వానికి తగిన నివేదికలు పంపించి చర్యలు తీసుకోవాలన్నారు. బాలిక సుక్కి మృతి చెందిన ఘటనలో వైద్యాధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జిల్లా కోర్టులో పునర్నిర్మాణ పనులు ప్రారంభం

స్తంభాద్రి,నవంబర్ 16 ప్రభాతవార్త:



జిల్లా కోర్టులో పునరుద్ధరణ, పునర్నిర్మాణ పనులతో ఏర్పాటు చేసిన నాలుగు కోర్ట్ హాళ్లను జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మొబైల్ కోర్ట్,ప్రత్యేక జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్– కమ్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ప్రత్యేక జ్యుడీషియల్‌లో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్ట్ హాళ్ళ నిర్వహణకు భవన పునర్నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే పనిని ప్రతిరోజు చేయాలని ఆయన పేర్కొన్నారు. తాను వచ్చినప్పటి నుండి సత్తుపల్లి బార్ అసోసియేషన్, ఖమ్మం బార్ అసోసియేషన్‌లకు కలెక్టర్ సహకారంతో ఏసీలు పెట్టించినట్లు, ఇంకా భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో ప్రధమ స్థానంలో నిలిచామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ న్యాయవాదులకు, ప్రజలకు సౌలభ్యం కొరకు సమీకృత కోర్టు భవనాల సముదయం నిర్మించినట్లు, ఇది చూసే పాలన సౌలభ్యం కొరకు సమీకృత కార్యాలయాల భవనాల సుముదాయం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదనపు జిల్లా న్యాయమూర్తి డానిరూత్,ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్‌కుమార్,సీనియర్ జడ్జి అమరావతి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జావిద్ పాషా, న్యాయమూర్తులు శాంతి సోని, మౌనిక, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, బార్ బాధ్యులు వీరేందర్, వీరన్న, యాకుబ్, వెంకట నారాయణ, ఇమ్మడి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూములకు సంబంధించిన గ్రామసభల నిర్వహణ పారదర్శకంగా జరగాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

పోడు భూములకు సంబంధించి గ్రామసభలు నిర్వహణ పారదర్శకంగా జరగాలని గ్రామసభలు జరుగు గ్రామాలలో నిర్ణయించిన తేదీలలో ప్రచారం చేసి అందరికి తెలిసేలా సంబంధిత తహసిల్దార్‌లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు అన్నారు. బుధవారం భద్రాచలం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఏజెన్సీ మండలాలో పోడుకు సంబంధించింది. గ్రామసభలు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు రోడ్డు ధరఖాస్తులపై గ్రామసభలు నిర్వహణ గురించి దానికి సంబంధించిన సలహాలు, సూచనలు, నోడల్ అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు,



ఎంపీవో, ఎఫ్ఆర్‌వోతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామసభలు నిర్వహణ చాలా పకడ్బందీగా జరగాలని, ఏ మాత్రం అలసత్వం జరిగిన పోడు చేసుకునే గిరిజనులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున గ్రామసభలు నిర్వహించు ఏఏ తేదీలలో ఏ గ్రామాలలో నిర్వహిస్తున్నారో ఆ తేదీలకు ముందు రోజుగ్రామంలో దండోరా మరియు మైకుల ద్వారా ముమ్మరం ప్రచారం నిర్వహించి ప్రజలందరికి తెలిసే విధంగా సంబంధిత గ్రామంలోని పెద్దలు, ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని గ్రామసభకు పూర్తి కోరంతో మరియు అన్ని రికార్డులను గ్రామసభ ముందు ఉంచి గ్రామసభ తీర్మాణంతో ఎస్డీఎల్సీ కి సంబంధిత ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకుని గ్రామసభలు సక్రమంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన అన్నారు. ఫారెస్టు అధికారలు డిటిఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రమౌళి, ఎంపీడీవో చంద్రమోహన్ పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఏజెన్సీ ఆణిముత్యాలు

### -రాష్ట్ర స్థాయిలో చిన్నారుల క్రికెట్ ఆటకు ముగ్ధులైన క్రీడాభిమానులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

హైదరాబాదులో జరుగుతున్న హెచ్‌సీఏ(హైదరాబాద్ క్రికెట్ అసోషియన్) అండర్ 16 స్టేట్ క్రికెట్ విభాగంలో భద్రాచలంకు చెందిన అన్నదమ్ములు గురువిద్వాన్, రిషికేశ్‌ప్రధాన్ ఇద్దరూ విజృంభించి మ్యాచ్‌ని గెలిపించారు. మొదట టాస్ ఓడిపోయి బ్యాటింగ్ ఎంచుకొని 272 పరుగులు చేశారు. ఓపెనింగ్‌గా దిగి గురువిద్వాన్ 84 బంతుల్లో 98(14 ఫోర్లు) పరుగులు చేసి అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.



బౌలింగ్ విభాగంలో రిషికేష్ 5 ఓవర్లలో రెండు మేడిన్స్ వేసి 21 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకొని టాప్ బౌలర్‌గా నిలిచాడు. బ్యాటింగ్ విభాగంలో గురువిద్వాన్, బౌలింగ్ విభాగంలో రిషికేష్ ఇద్దరు అన్నదమ్ములు రాణించి మ్యాచ్ గెలిపించారు. వీరిద్దరూ భద్రాచలంకు చెందిన టిహెచ్‌ఎల్ క్రికెట్ అకాడమీకి చెందిన తేజ, బాబి కోచ్‌లు దగ్గర తర్ఫీదు పొందుతున్నారు. ఇద్దరు అన్నదమ్ములుకి అకాడమీ తరపునుంచి కోచ్‌లు, పలువురు ప్రముఖులు,క్రికెట్ క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.